# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
4-3-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 352

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## తెలంగాణలో అప్పు చేయకుండా పూటగడవని స్థితి

ఖజానా ఖాళీ పేరుతో హామీలకు ఎగనామం

ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

సిఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ

2లో



## క్షేమంగా ఇండియా చేరుకున్న పివి సింధు

**బెంగళూరు ఎయిర్‌పోర్టులో దిగిన షట్లర్**

**బెంగళూరు, (క్రైమ్ మిర్రర్):** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో దుబాయ్‌లో చిక్కుకుపోయిన భారత స్టార్ షట్లర్ పీవీ సింధు ఎట్టకేలకు భారత్ చేరుకున్నారు. మంగళవారం ఆమె బెంగళూరు ఎయిర్‌పోర్టులో దిగారు. ఈ విషయాన్ని సింధు 'ఎక్స్'లో వెల్లడించారు. సురక్షితంగా బెంగళూరుకు చేరుకున్నా.




## యుద్ధంతో భారత్‌కు ఇబ్బందే!

పశ్చిమాసియాలో ఎగసిపడుతున్న యుద్ధజ్వాలల ప్రభావం.. ఊహించినట్లుగానే ప్రపంచ ఆర్థిక నాడి అయిన చమురు ధరలపై పడింది. అంతర్జాతీయ మార్కెట్లో ప్రస్తుతం 73 డాలర్లుగా ట్రేడవుతున్న బ్రెంట్ రకం బ్యారల్ ముడి చమురు ధర త్వరలోనే 100 డాలర్లకు చేరినా ఆశ్చర్యం లేదంటున్నారు. ఇదే జరిగితే మొత్తం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అయ్యే ప్రమాదం ఉంది. చమురు దిగుమతులపై భారీగా ఆధారపడే భారత్ పైనా దీని ప్రభావం తీవ్రంగా ఉండనుంది.

(క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో )

### ఇరాన్ పై అమెరికా-ఇజ్రాయెల్ దాడితో చమురు ధరలపై తీవ్ర ప్రభావం

- 100 డాలర్ల దిశగా బ్యారల్ చమురు!
- హార్మూజ్ జల సంధిని మూసివేసిన ఇరాన్
- సగం భారత చమురు దిగుమతులకు బ్రేక్
- ప్రస్తుతం రెండు నెలలకు సరిపడా ఉన్న క్రూడాయిల్
- యుద్ధం ఎక్కువ కాలం కొనసాగితే ఇబ్బందులే
- రష్యా నుంచి కొనుగోలు చేయకుండా ట్రంప్ ఆంక్షలు
- మోదీ సర్కారుకు కత్తిమీద సామే

ఇరాన్ పై ఇజ్రాయెల్-అమెరికా చేస్తున్న యుద్ధం కేవలం ఇద్దరు బద్ధశత్రువుల మధ్య ఘర్షణ మాత్రమే కాదు.. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పునాదులను కదిలించే పెను సంక్షోభానికి నాంది. ఈ ఉద్రిక్తతలు అంతర్జాతీయ వాణిజ్య మార్గాలను, ముఖ్యంగా చమురు సరఫరా వ్యవస్థను అస్తవ్యస్తం చేస్తూ, గ్లోబల్ మార్కెట్లను అనిశ్చితిలోకి నెట్టాయి. భారత్ వంటి చమురు దిగుమతులపై



## వేసవి డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ ప్రణాళిక

**ఒక్కరోజే 18,139 మెగావాట్ల డిమాండ్**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మంగళవారం ఒక్కరోజే 18,139 మెగావాట్ల డిమాండ్‌ను

2లో

## రాజ్యసభ రేసులో నలుగురు బిసి నేతలు

ఆ ఇద్దరు ఎవ్వరో నేడు తెలుస్తుంది: పిసిసి చీఫ్



## ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం



- వార్డు సభ్యులు మొదలు మేయర్ల వరకు అందరూ పాల్గొనాల్సిందే
- జిల్లా కేంద్రాల్లో వారికి మెటీరియల్‌లో ఒకరోజు శిక్షణ
- సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలి
- సోలార్ విద్యుత్ వినియోగంపై రైతులకు అవగాహన
- ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- ప్రతి పథకానికి ఫేస్ రికగ్నేషన్ ద్వారా అమలు
- సాంకేతికతో అనర్హులను గుర్తించాలి
- మెడికల్ కళాశాలల సేవలు ప్రజలకు అందేలా చూడాలి
- 99 రోజుల ప్రణాళికపై పలు సూచనలు
- కలెక్టర్ల సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో వార్డు సభ్యులు, సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, ఛైర్మన్లు, కార్పొరేటర్లు, మేయర్లను భాగస్వాములను చేయాలని సిఎం రేవంత్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. వార్డు సభ్యులు, సర్పంచులు, ఛైర్మన్లు, కార్పొరేటర్లు, మేయర్లు అందరికీ జిల్లా కేంద్రాల్లో ఒక రోజు శిక్షణకార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు. వారి విధులు, బాధ్యతలకు సంబంధించి అవగాహన కల్పించడంతో పాటు ప్రింటెడ్ మెటీరియల్ వారికి అందించాలన్నారు. సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సుకు హాజరైన

## ఏజెన్సీ, చిత్తూరుల్లో ఏనుగుల సమస్య పరిష్కరించాం

హనుమాన్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిన డిప్యూటి సిఎం

అటవీ సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ ఏర్పాటు

ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా పవన్ కళ్యాణ్

2లో

## రాజ్యసభకు బిజెపి అధ్యక్షుడు

**బీహార్ నుంచి ఎంపిక చేసిన బిజెపి**

**మొత్తం 9మంది అభ్యర్థులను ప్రకటించిన పార్టీ**

న్యూఢిల్లీ: ఈనెల16న జరుగనున్న రాజ్యసభ ఎన్నికలకు

## విరుచుకు పడుతున్న ఇరాన్

### బహ్రాయిన్‌లో యూఎస్ ఎయిర్‌బేస్ ధ్వంసం

- హార్మూజ్ జలసంధి మూసివేత
- ఎవరైనా వెళితే పేల్చేస్తాం
- ఇరాన్ వార్నింగ్‌తో చమురు సంక్షోభం
- పరస్పర దాడులతో దద్దరిల్లుతున్న పశ్చిమాసియా
- ఇజ్రాయిల్ దాడులకు ప్రతిగా ఇరాన్ ప్రతిదాడులు
- టెహ్రాన్ లక్ష్యంగా ఇజ్రాయిల్ బాంబుల దాడి
- కొత్త రక్షణ మంత్రి సైయద్ మాజిద్ అల్-రేజా హతమైనట్లు ప్రకటన
- ఇజ్రాయెల్‌తో పాటు మధ్యప్రాచ్యంలోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ దాడి

**టెహ్రాన్, (క్రైమ్ మిర్రర్):** పశ్చిమాసియాలో ఘర్షణ వాతావరణం రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. ఇప్పటికే ముడిచమురు ధరలు పెరుగుతుండగా.. ఇరాన్ ఇచ్చిన వార్నింగ్ మరింత ఆందోళనకు దారితీస్తోంది.

2లో





### ఖమేనీ హత్య కోసం ఇజ్రాయిల్ నిరంతర నిఘా

ఏఐ టూల్స్, అల్గారిథమ్స్‌ను ఉపయోగించినట్లు ప్రచారం

కమేనీ కదలికలను గుర్తించి..పక్కాగా బాంబింగ్



## విజయవాడ ఎంపీ సీటు పై జగన్ బ్రహ్మాస్త్రం!

- ఈసారి సరైన అభ్యర్థి
- కమ్మ సామాజిక వర్గానికి నో ఛాన్స్
- బీసీ లేదా కాపు నేతకు..

**క్రైమ్ మిర్రర్, విజయవాడ:** వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి 2029 ఎన్నికలపై ఫుల్ ఫోకస్ పెట్టారు. ఒకవైపు కూటమి ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తూనే.. 2029 ఎన్నికల నాటికి సరైన అభ్యర్థులను రంగంలోకి దించాలని చూస్తున్నారు. ముఖ్యంగా కూటమికి బలమైన నియోజకవర్గాలపై ఫుల్ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది.

## వినూత్న రీతిలో హోలీ శుభాకాంక్షలు తెలిపిన యువరైతు

**నూతనకల్( క్రైమ్ మిర్రర్) :** మండల కేంద్రానికి చెందిన యువరైతు ఇమ్మారెడ్డి రాజబహుదుర్ రెడ్డి ప్రజలకు వినూత్న రీతిలో హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తన వ్యవసాయ క్షేత్రంలోని పొలంలో వరినారుతో హ్యాపీ హోలీ అని తీర్చిదిద్ది పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంగుల పండగ హోలీ, వివిధ రకాల రంగుల కలయిక మాదిరిగా సమాజంలో ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని కోరారు. పాడిపంటలతో రైతులు సుభిక్షంగా ఉండాలని, దేశానికి వెన్నెముకైన రైతు సంక్షేమానికి ప్రభుత్వాలు కృషి చేయాలని ఆకాంక్షించారు.




# అన్నారం బ్యారేజ్ దగ్గర ఏం జరుగుతుంది?

### సిడబ్ల్యూపీఆర్ఎస్ పరీక్షల కోసమే పిల్లర్ల దగ్గర తవ్వకాల?

### ప్రభుత్వ అధికారులు లేకుండా పరీక్షలు ఎలా సాధ్యం?

### వీడియోస్ వైరల్ కాగానే తవ్వకాలు ఎందుకు ఆపారు?





**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** మహాదేవపూర్ మండలం అన్నారం బ్యారేజ్ వద్ద అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం విస్తృతంగా వ్యాపిస్తోందని, అయితే ఈ ప్రచారం పూర్తిగా అవాస్తవం మరియు దుష్ప్రచారమని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలిపారు, ఎన్‌డీఎస్ఏ సిఫార్సుల మేరకు సాగునీటి శాఖ ప్రతిష్టాత్మక సంస్థ అయిన సీడబ్ల్యూపీఆర్ఎస్, పుణే ను సంప్రదించిందని, ఎన్‌డీఎస్ఏ సూచించిన అన్ని పరీక్షలు మరియు పరిశోధనలు నిర్వహించే పూర్తి బాధ్యతను సీడబ్ల్యూపీఆర్ఎస్‌కు అప్పగించారని తెలిపారు. పరీక్షల ఫలితాల ఆధారంగా బ్యారేజ్ పునరుద్ధరణ చేపట్టాలని నిర్ణయించారని అన్నారు. వివిధ పరీక్షలు నిర్వహించాలంటే బ్యారేజ్ ప్రాంతం పూర్తిగా ఇసుక మరియు నీరు లేకుండా స్వచ్ఛంగా ఉండాలని సీడబ్ల్యూపీఆర్ఎస్, పుణే స్పష్టంగా తెలియజేసిందని, ప్రతి సంవత్సరం అన్నారం బ్యారేజ్ తక్షణ అప్‌స్ట్రీమ్ మరియు తక్షణ డౌన్‌స్ట్రీమ్ ప్రాంతాల్లో భారీగా ఇసుక పేరుకుపోతుందని, ఈ నేపథ్యంలో ముందుగానే ఇసుక తొలగింపు (డీసిల్టేషన్) ప్రతిపాదన చేయబడిందని తెలిపారు. ఒప్పందం కుదుర్చుకున్న ఏజెన్సీలు సాగునీటి శాఖ మరియు టీజీఎండీసీ అధికారుల పర్యవేక్షణలోనే అన్నారం బ్యారేజ్‌కు తక్షణ అప్‌స్ట్రీమ్, తక్షణ డౌన్‌స్ట్రీమ్ ప్రాంతాల్లో మరియు బ్యారేజ్ ఫ్లోర్‌పై కూడా ఇసుక తొలగింపు (డీసిల్టేషన్) పనులు నిర్వహిస్తున్నాయని అన్నారు. బ్యారేజ్ నిర్మాణంపై అవసరమైన పరీక్షలు చేయాలంటే నిర్మాణ ప్రాంతం ఇసుక మరియు నీరు లేకుండా ఉండటం తప్పనిసరి అని తెలిపారు. అయితే...రెండు రోజుల క్రితం పిల్లర్ల దగ్గర అక్రమ తవ్వకాల గురించి వీడియో పెట్టగానే జేసీబీలు, లారీలు నది నుండి తరలించి స్టాక్ యార్డ్ దగ్గర ఎందుకు పెట్టినట్లు? అధికారులు లేకుండా సీడబ్ల్యూపీఆర్ఎస్ పరీక్షల కోసం తవ్వకాలు ఎలా చేశారు? అన్నారం బ్యారేజి పిల్లర్ల దగ్గర ఇసుక తవ్వకాలు చేయకూడదు అన్న నిబంధనలు ఉండగా ఎలా చేస్తున్నారు అన్న ప్రశ్నకు అధికారుల నుండి వింత సమాధానం వచ్చింది, సీడబ్ల్యూపీఆర్ఎస్ పరీక్షల కోసం పిల్లర్ల దగ్గర తవ్వకాలు చేస్తున్నాం అని చెప్పుకొచ్చారు. అయితే అక్కడ ఒక్క ప్రభుత్వ అధికారి కూడా లేకుండా పరీక్షల కోసం తవ్వకాలు చేస్తున్నారా పోనీ దానికి సంబంధించిన ఆదేశాలు ఉన్నాయా? వీడియోలు వైరల్ కాగానే ఉన్నపళంగా తవ్వకాలు అపేసి వాహనాలు ఎందుకు తరలించారు? నది అప్ స్ట్రీమ్, డౌన్స్ట్రీమ్ 500 మీటర్ల పరిధిలో తవ్వకాలు చేయకూడదు, అసలు నదిలో తవ్విన ఇసుక ట్రాక్టర్ల ద్వారా ఇసుక డంప్ వద్దకు తరలించాలి అన్న నిబంధన ఉండగా ఇసుక బుకింగ్ చేసుకున్న లారీలు ఏకంగా నదిలోకి ఎందుకు వెళ్తున్నాయి? ఈ తతంగం అంతా ఇప్పుడు కాదు గత ఆరు నెలలకు పైగానే జరుగుతుంది. రెండు రోజుల క్రితం పిల్లర్ల దగ్గర అక్రమ తవ్వకాల గురించి వీడియోలు వైరల్ జేసీబీలు, లారీలు నది నుండి వెంటనే తరలించి స్టాక్ యార్డ్ దగ్గర పెట్టిన ఇసుక మాఫియా.

## సంపూర్ణ చంద్రగ్రహణంతో ఆలయాల మూసివేత

### నేడు వేకువ జామున తిరిగి దర్శనాలు

**హైదరాబాద/తిరుపతి,(క్రైమ్ మిర్రర్):** సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా మంగళవారం ఆలయాలు మూతపడ్డాయి. సంప్రదాయ ఆచారాలను అనుసరిస్తూ రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రముఖ దేవాలయాలను తాత్కాలికంగా మూసేశారు. గ్రహణం ముగిసిన అనంతరం శుద్ధి కార్యక్రమాల తర్వాత మాత్రమే భక్తులకు దర్శనానికి అనుమతి ఇస్తారు. చంద్రగ్రహణం కారణంగా తిరుమల తిరుపతి దేవస్థానాల పరిధిలోని దాదాపు ఆలయాలన్నీ ఉదయం 9 గంటల నుంచి రాత్రి 7.30 గంటలకు వరకు మూసివేసారు. అనంతరం ఆలయ శుద్ధి కార్యక్రమాలు పూర్తి చేసిన తర్వాత రాత్రి 8.30 గంటల నుంచి భక్తులకు దర్శనాలు పునఃప్రారంభం అవుతాయి. గ్రహణం నేపథ్యంలో టీటీడీ నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కేంద్రాలు కూడా తాత్కాలికంగా నిలిపివేశారు. చంద్రగ్రహణం కారణంగా దర్శన సమయాల్లో మార్పులు చోటుచేసు కున్నందున, భక్తులు ముందస్తుగా సమాచారం తెలుసుకుని తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది. అలాగే, ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలం, సింహాచలం, ద్వారకా తిరుమల అత్యంత ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రాలతో సహా పలు ఆలయాలు మూసివేశారు. సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా తెలంగాణలోని పలు ప్రముఖ ఆలయాలను తాత్కాలికంగా మూసేశారు. జగిత్యాల జిల్లాలోని ధర్మపురి లక్ష్మి నరసింహస్వామి ఆలయాన్ని ఉదయం 9 గంటలకు మూసేశారు. తిరిగి బుధవారం ఉదయం సంప్రోక్షణ, అభిషేక పూజల తర్వాత భక్తులకు దర్శనం కల్పిస్తారు. నిర్మల్ జిల్లా బాసర ఆలయాన్ని కూడా మూసివేశారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంతో పాటు అనుబంధ ఆలయాలు ఉదయం 6.15 నుంచి సాయంత్రం 7.15 వరకు మూసివేసారు. అనంతరం పుణ్యాహవాచనం, సంప్రోక్షణ నిర్వహించి భక్తులకు దర్శనం అనుమతిస్తారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రధాన ఆలయంతో పాటు ఉప ఆలయాలు కూడా మూసివేసారు. బుధవారం తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరిచి శుద్ధి, సంప్రోక్షణ నిర్వహించి, అనంతరం నిత్యపూజల తర్వాత దర్శనాలు ప్రారంభిస్తారు. ఓదెల మల్లిఖార్జున స్వామి ఆలయాన్ని గ్రహణం కారణంగా మూసి వేసారు. ఉదయం సంప్రోక్షణ, అభిషేక పూజల అనంతరం భక్తులకు అనుమతి ఇస్తారు. కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయాన్ని ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 7.30 వరకు మూసివేసారు. ఆలయ శుద్ధి, సంప్రోక్షణ తర్వాత భక్తులకు దర్శనం కల్పిస్తారు. భక్తులు ఆలయ సమయాలను గమనించి దర్శనానికి రావాలని అధికారులు సూచిస్తున్నారు.

## తెలంగాన హైకోర్టుకు బాంబు బెదిరింపు

### వారంలో ఇది రెండోసారి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ హైకోర్టుకు మరోసారి బాంబు బెదిరింపు రావడంతో తీవ్ర కలకలం రేగింది. ప్రోటోకాల్ రిజిస్ట్రార్ కార్యాలయానికి గుర్తు తెలియని వ్యక్తులు ఈ-మెయిల్ పంపినట్లు తెలుస్తోంది. వెంటనే అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. కోర్టు పరిసరాలను ఖాళీ చేయించి తనిఖీలు ప్రారంభించారు. బాంబు స్క్వాడ్, క్లూస్ టీమ్‌లు రంగంలోకి దిగి ప్రతి మూలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నాయి. వారం రోజుల వ్యవధిలో రెండోసారి బాంబు బెదిరింపు రావడం గమనార్హం. ఇటీవల కూడా ఇలాంటి ఈ-మెయిల్ రావడంతో భద్రతా చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే. తెలంగాణ కోర్టులను లక్ష్యంగా చేసుకుని తమిళనాడు పేరుతో ఈ-మెయిల్ పంపినట్లు సమాచారం. ఈ -మెయిల్ మూలాన్ని గుర్తించేందుకు సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రస్తుతం హైకోర్టు ప్రాంగణంలో భద్రతను మరింత పెంచి, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచారు.

## కనువిందు చేసిన చంద్రగ్రహణం

### ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో వీక్షణం

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** ప్రపంచ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సంపూర్ణ చంద్రగ్రహణం కనువిందు చేసింది. చంద్రగ్రహణం సందర్భంగా చందమామ పూర్తి రక్తవర్ణంలో ప్రకాశవంతంగా మెరిసిపోయింది. భారతదేశంలోని పలు ప్రాంతాలతో పాటు.. ఉత్తర అమెరికా, న్యూజిలాండ్, ఫిలిప్పీన్స్, కాలిఫోర్నియాల్లో సంపూర్ణచంద్రగ్రహణం స్పష్టంగా కనిపించింది. ఆయా దేశాల్లో రక్తవర్ణంలో కనువిందు చేసిన చంద్రుడి ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చంద్రగ్రహణం మధ్యాహ్నం 3.20 గంటలు ప్రారంభమయ్యింది. సాయంత్రం 4.34 గంటలకు సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడింది. 5.33 గంటలకు సంపూర్ణ చంద్రగ్రహణం వీడింది. అయితే, 6.47 గంటలకు గ్రహణం వీడుతుందని తెలిపారు.. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో కనిపించిన ఈ సంపూర్ణ చంద్రగ్రహణం మన దేశంలో మాత్రం కొన్ని చోట్ల మాత్రమే కనిపించింది.

## ఇరాన్‌పై దాడి పట్ల మౌనమెందుకు

### మోడీ తీరుతో దిగజారుతున్న భారత్ ప్రతిష్ట

### మోడీ తీరుపై మండిపడ్డ రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** అమెరికా-ఇజ్రాయిల్-ఇరాన్‌ల వివాదంపై ప్రధాని మోడీ మౌనం ప్రపంచంలో భారత్ ఖ్యాతిని దిగజారుస్తోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ మంగళవారం పేర్కొన్నారు. ప్రపంచక్రమాన్ని నిర్వచించడానికి ఒక మార్గంగా దేశాధినేత హత్యకు మద్దతు ఇస్తున్నారా లేదా అనే దానిపై ప్రధాని మోడీ మాట్లాడాలని, సమాధానం చెప్పాలని అన్నారు. ఇరాన్‌పై ఏకపక్ష దాడులతో పాటు, ఇతర మధ్యప్రాచ్య దేశాలపపై ఇరాన్ దాడులను ఖండించాలని ఆయన అన్నారు. అమెరికా, ఇజ్రాయిల్ దాడుల్లో ఇరాన్ అధ్యక్షుడు ఖమేనీని హత్య చేసిన సంగతి తెలిసిందే. అమెరికా-ఇజ్రాయిల్-ఇరాన్‌ల మధ్య పెరుగుతున్న వైరుధ్యాలు సున్నితమైన ప్రాంతాన్ని తీవ్ర సంఘర్షణ వైపు నెడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు కోటిమంది భారతీయులతో సహా కోట్లాది మంది ప్రజలు అనిశ్చితిని ఎదుర్కొంటున్నారని అన్నారు.

## విద్యుత్ వినియోగంలో అరుదైన మైలురాయి

### వేసవి ప్రారంభంలోనే 18,139 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్

### పటిష్ట విద్యుత్ విధానం అవలంబించడంతోనే సాధ్యం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** వేసవి మొదలై అప్పుడే ఎండలు ముదురుతున్నాయి. గత మూడు రోజులుగా ఎండల తీవ్రత క్రమంగా పెరుగుతోంది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రం విద్యుత్ వినియోగంలో మరో అరుదైన మైలురాయిని అధిగమించింది. మార్చి 3వ తేదీ మంగళవారం ఉదయం 11:01 గంటలకు రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా 18,139 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ నమోదైంది. వేసవి కాలం ఇప్పుడిప్పుడే ప్రారంభమవుతున్న తరుణంలో, ఇంతటి భారీ స్థాయిలో విద్యుత్ అవసరం ఏర్పడినప్పటికీ, ఎక్కడా చిన్నపాటి అంతరాయం కూడా లేకుండా సరఫరాను కొనసాగించి రాష్ట్ర విద్యుత్ సంస్థలు తమ సమర్థతను చాటుకున్నాయి. గతేడాది మార్చిలో నమోదైన 15,623 మెగావాట్ల రికార్డును, అలాగే గత నెలలో నమోదైన గణాంకాలను ఈ కొత్త రికార్డు వెనక్కి నెట్టేసింది. రాష్ట్రంలో పారిశ్రామికాభి వృద్ధి, ఐటీ రంగ విస్తరణతో పాటు ఎత్తిపోతల పథకాలు, వ్యవసాయానికి అందిస్తున్న నిరంతర ఉచిత విద్యుత్ సరఫరా ఈ భారీ డిమాండ్‌కు ప్రధాన కారణాలని అధికారులు విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా సాగునీటి అవసరాల కోసం రైతాంగం మోటార్లను పెద్ద ఎత్తున వినియోగిస్తుండటం, పట్టణ ప్రాంతాల్లో ఏసీల వాడకం పెరగడం వంటి అంశాలు విద్యుత్ వినియోగాన్ని గరిష్ట స్థాయికి చేర్చాయి.

## ప్రాణం తీసిన స్పోర్ట్స్ బైక్ రైడ్ సరదా

### స్నేహితుడితో కలసి రైడ్ చేస్తుండగా ప్రమాదం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** స్పోర్ట్స్ బైక్‌పై మోజు ఓ ఇంటర్ విద్యార్థి ప్రాణాలు తీసింది. నాగోల్ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వెళ్తున్న బైక్ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఇంటర్ పరీక్షలు రాస్తున్న ఇద్దరు స్నేహితుల సరదా బైక్ రైడ్ విషాదంగా ముగిసింది. స్పోర్ట్స్ బైక్‌పై వేగంగా వెళ్తూ ప్రమాదానికి గురయ్యారు. మృతుడు విష్ణువర్ధన్, గాయపడిన విద్యార్థి ఉషాకిరణ్ (16)గా గుర్తించారు. విద్యార్థులిద్దరూ కొత్తపేటలోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్నారు. సోమవారం మ్యాథ్స్ పరీక్ష రాసిన అనంతరం ఎన్జీవోస్ కాలనీ నుంచి కేటీఎం స్పోర్ట్స్ బైక్ ను అ÷-దదెకు తీసుకున్న ఉషాకిరణ్ (16).. దానిపై రైడింగ్ చేయగా, విష్ణువర్ధన్ వెనక కూర్చున్నట్లు తెలుస్తోంది.

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్య సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

## ఎడిటోరియల్

# కాంగ్రెస్ అగ్నిపరీక్ష గా ఐదు రాష్ట్రాల ఎన్నికలు



**ప**శ్చిమ బెంగాల్, కేరళ, తమిళనాడు, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలు వచ్చే ఏప్రిల్-మే నెలల్లో జరగనున్నాయి. చాలా కాలంగా కాంగ్రెస్ పార్టీ గెలుస్తామని అనుకున్న రాష్ట్రాల్లో కూడా ఓడిపోతోంది. రాను రాను ఆ పార్టీ పరిస్థితి దిగజారుతోంది. ఇలాంటి సమయంలో మరో ఐదు రాష్ట్రాల ఎన్నికలు వచ్చాయి. ఈ ఐదు రాష్ట్రాల్లో ముఖాముఖి, కూటములుగా తలపడే పరిస్థితులు ఉన్నాయి. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ వరుస ఓటములతో సతమతమవుతున్న వేళ, ఈ ఎన్నికలు ఆ పార్టీ ఉనికికి ,ప్రతిపక్ష కూట ఐక్యతకు అగ్నిపరీక్షగా మారాయి. పశ్చిమ బెంగాల్‌లో మరోసారి తృణమూల్ కాంగ్రెస్, బీజేపీ మధ్య ముఖాముఖి పోరు నెలకొంది. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ తన సంక్షేమ పథకాలు , బెంగాలీ అస్తిత్వంపై నమ్మకం పెట్టుకోగా, ప్రభుత్వ వ్యతిరేకత, అవినీతి ఆరోపణలను బీజేపీ తన ప్రధాన అస్త్రాలుగా మార్చుకుంది. ఇక్కడ కాంగ్రెస్, వామపక్షాలతో కలిసి పోటీ చేస్తున్నప్పటికీ, ప్రధాన పోటీ మాత్రం టీఎంసీ-బీజేపీ మధ్యే ఉండేలా కనిపిస్తోంది. ముస్లిం ఓట్ల సమీకరణ ఇక్కడ గెలుపోటములను శాసించనుంది. మమతా బెనర్జీ ఎంతో నమ్మకంగా ఉన్నప్పటికీ.. బీజేపీ కూడా గెలిచి చూపిస్తామన్న ధీమాతో ఉంది. తమిళనాడులో అధికార డీఎంకే కూటమి బలంగా ఉన్నప్పటికీ, నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం రాకతో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. అన్నా డీఎంకే తన కోల్పోయిన వైభవాన్ని చాటుకోవాలని చూస్తుంటే, బీజేపీ తన ఓటు బ్యాంకును పెంచుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తోంది. కాంగ్రెస్ ఇక్కడ డీఎంకేపైనే ఆధారపడాల్సిన పరిస్థితి ఉంది. సీట్ల సర్దుబాటు విషయంలో డీఎంకే ఈసారి కఠినంగా వ్యవహరించే అవకాశం ఉండటంతో కాంగ్రెస్‌కు ఇది సవాలుగా మారింది. త్రిముఖ పోరులో డీఎంకేకు లాభం కలుగుతుందన్న అంచనాలు వస్తున్నాయి. సాధారణంగా కేరళలో ఐదేళ్లకోసారి ప్రభుత్వం మారుతుంది, కానీ గత ఎన్నికల్లో పినరయి విజయన్ ఆ సంప్రదాయాన్ని బ్రేక్ చేశారు. ఇప్పుడు వరుసగా మూడోసారి అధికారం దక్కించుకోవాలని ఎల్‌డిఎఫ్ చూస్తోంది. కాంగ్రెస్ నేతృత్వంలోని యుడిఎఫ్ కి ఇది చావో రేవో లాంటి ఎన్నిక. ఒకవేళ ఇక్కడ కూడా కాంగ్రెస్ ఓడిపోతే, జాతీయ స్థాయిలో ఆ పార్టీ నైతిక స్థైర్యం పూర్తిగా దెబ్బతింటుంది. అటు బీజేపీ కూడా క్రైస్తవ ఓటర్లను ఆకట్టుకుంటూ ఇక్కడ బలపడాలని చూస్తోంది. ప్రియాంకా గాంధీ వాయనాడ్ నుంచి ఎంపీగా ఉండటంతో గెలుపు సాధించడం ప్రతిష్టాత్మకంగా మారింది. అసోంలో ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తిరుగులేని నాయకుడిగా ఎదిగారు. అభివృద్ధి , హిందుత్వ నినాదాలతో బీజేపీ మూడోసారి అధికారంపై కన్నేసింది. కాంగ్రెస్ పార్టీ ఇక్కడ అంతర్గత కుమ్ములాటలతో ఇబ్బంది పడుతోంది. పైగా కీలక నేతలు బీజేపీలో చేరడం ఆ పార్టీకి పెద్ద దెబ్బ. ఏఐయుడిఎఫ్ వంటి పార్టీలతో పొత్తులు కుదిరితేనే కాంగ్రెస్ ఇక్కడ గట్టి పోటీ ఇచ్చే అవకాశం ఉంది, లేదంటే బీజేపీకి మార్గం సుగమం అవుతుంది.పుదుచ్చేరిలో ఎన్. రంగస్వామి నేతృత్వంలోని ఏఐఎన్ఆర్‌సీ , బీజేపీ కూటమి అధికారాన్ని నిలబెట్టుకోవాలని చూస్తోంది. గతంలో ఇక్కడ కాంగ్రెస్ బలంగా ఉండేది, కానీ నేతల వలసలు ఆ పార్టీని బలహీనపరిచాయి. ఇక్కడ కూడా డీఎంకే మద్దతుతోనే కాంగ్రెస్ తన ఉనికిని చాటుకోవాల్సిన పరిస్థితి ఉంది. చిన్న రాష్ట్రం అయినప్పటికీ, ఇక్కడ గెలుపు కేంద్రంలోని అధికార పార్టీకి ప్రతిష్టాత్మకం.ఈ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి అత్యంత కీలకం. కేరళలో అధికారం దక్కించుకోలేకపోతే, ఆ పార్టీ కేవలం కొన్ని చిన్న రాష్ట్రాలకే పరిమితమయ్యే ప్రమాదం ఉంది. మరోవైపు, బెంగాల్ , తమిళనాడులో ప్రాంతీయ పార్టీలైన టీఎంసీ, డీఎంకేలు గెలిస్తే, ఇండియా కూటమిలో కాంగ్రెస్ ప్రాధాన్యత తగ్గి, మమతా బెనర్జీ , స్టాలిన్ వంటి నేతలు జాతీయ నాయకత్వం వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది. 2029 లోక్‌సభ ఎన్నికలకు ముందు ఈ ఐదు రాష్ట్రాల ఫలితాలు దేశ రాజకీయ గమనాన్ని మార్చనున్నాయి. మీర్పేట్ నంది హిల్స్ టీచర్స్ కాలనీలో మటన్, చికెన్ షాపులపై దాడులు కుళ్లిపోయిన మటన్ సీజ్‌హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ సర్కిల్లో మీర్పేట్ నంది హిల్స్ టీచర్స్ కాలనీలో ఉన్న మటన్ మరియు చికెన్ షాపులపై వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ రవిచంద్ర ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా "సైదులు మటన్ & చికెన్ సెంటర్"లో కుళ్లిపోయిన మటన్ ఫ్రిడ్జ్‌లో నిల్వ చేసి విక్రయిస్తున్నట్లు గుర్తించారు. అలాగే సంబంధిత షాప్కు అవసరమైన లైసెన్స్ లేకపోవడంతో ఆ షాప్ను సీజ్ చేసి కోర్టుకు పంపించారు. ఇతర మటన్ మరియు చికెన్ షాపుల్లో కూడా సరైన లైసెన్సులు లేకపోవడం, నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వినియోగించడం వంటి ఉల్లంఘనలు బయటపడటంతో జరిమానాలు విధించారు.

# నయా నియంతృత్వంలో ట్రంప్



ట్రంప్ కారణంగా ప్రపంచ దేశాలకు పీడతప్పడం లేదు. సుంకాలపై అమెరికా సుప్రంకోర్టు చెంప ఛెళ్లు మనిపించినా తగ్గేది లేదంటున్న ట్రంప్‌తో చిక్కులు, ముప్పు తప్పేలా లేదు. ఎందుకంటే ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నాయని, సుప్రీం తీర్పును అధ్యయనం చేస్తున్నామని ప్రకటించారు. ఇది ఓ రకంగా అమెరికా పౌరులకే కాకుండా, ప్రపంచ పౌరులకు కూడా అశనిపాతం లాంటిది. ఇంకా చెప్పాలంటే ప్రపంచానికి ట్రంప్ ఇప్పుడు గుదిబండగా మారారు. ఆయన యుద్ధ పిపాస కూడా ప్రపంచ దేశాలకు శాపంగా మారుతోంది. అధికారం లేకున్నా.. అత్యవసర చట్టం కింద అడ్డగోలు సుంకాలు విధిస్తామంటే కుదరదని.. అది రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. సుంకాలు విధించే అధికారం కాంగ్రెస్‌కే ఉంది తప్ప.. రాజ్యాంగ నిర్మాతలు ఆ హక్కును కార్యనిర్వాహక శాఖకు అప్పగించలేదని స్పష్టం చేసింది. ట్రంప్ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని కోర్టు చెబితే.. సర్వోన్నత న్యాయస్థానం తీర్పు అమెరికా ప్రయోజనాలకే విరుద్ధంగా ఉందంటూ ట్రంప్ మండిపడ్డారు! విదేశీ శక్తుల ప్రభావానికి లోనయ్యారంటూ జడ్జీలపైనే ఆరోపణలు చేశారు. వారు అమెరికాకే అవమానకరమని దుయ్యబట్టారు. సుంకాలపై తగ్గేదేలేదని..వాటి స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాలను అమలుచేస్తామని తేల్చిచెప్పారు. వేరే చట్టాల కింద..అన్ని దేశాలపైనా 10శాతం ప్రత్యామ్నాయ సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. అంటే కోర్టులన్నా ట్రంప్ లెక్కచేయడం లేదని అర్థం చేసుకోవాలి. ఇది ఓ రకంగా చెప్పాంటే నాజీలను మించిన నియంతృత్వ ధోరణిలో ట్రంప్ ఉన్నారు. నాజీనేత హిట్లర్‌ను మించిన నియంతగా ఇప్పుడు ట్రంప్ అవతరించాడు. ముక్కుపిండి సుంకాలు విధించడం, యుద్ధాలతో బెదరించడం అలవాటు చేసుకున్న ఆధునిక నియంతలా ట్రంప్ మారాడు. ఇది ప్రపంచానికి ఓ హెచ్చరిక కావాలి. 'విమోచన దినం' పేరుతో గత ఏడాది ఏప్రిల్ 2వ తేదీన.. అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం కింద పలు దేశాలపై ఆయన విధించిన భారీ టారిఫ్‌లను కొట్టేస్తూ శుక్రవారం తీర్పు నిచ్చింది. ఆ చట్టం కింద ఇతర దేశాలతో వాణిజ్యాన్ని నియంత్రించే హక్కు మాత్రమే ఉంటుంది తప్ప సుంకాలు విధించే హక్కు ఉండదని తేల్చిచెప్పింది. తన అధికార పరిధిపై ట్రంప్ చేసిన అత్యంత వివాదాస్పద వాదనలను తోసిపుచ్చింది. అమెరికా రాజ్యాంగం ప్రకారం పన్నులు విధించే అధికారం కాంగ్రెస్‌కే ఉంటుందని.. టారిఫ్‌లు కూడా పన్నుల్లో భాగమేనని మెజారిటీ జడ్జిలు స్పష్టం చేశారు. అయితనా జడ్జిల తీర్పును తప్పు పట్టారు. ఇది న్యాయవ్యవస్థ ఉనికికి కూడా సవాల్ లాంటిదే. సుప్రీం తీర్పును కూడా సవాల్ చేసే స్థితికి ఇప్పుడు ట్రంప్ ఎదిగారంటే ఏమవుతుందో అన్న భయం అమెరికన్ల లోనే ఎక్కువగా ఉంది. టారిఫ్‌ల రూపంలో తాము కట్టిన సొమ్మును తిరిగి చెల్లించాలంటూ అతి పెద్ద వేర్‌హౌస్ చైన్ కాస్ట్‌కో సహా పలు కంపెనీలు ఇప్పటికే దిగువ కోర్టులకు క్యూ కట్టిన నేపథ్యంలో.. ఆ ప్రక్రియ సంక్లిష్టంగా ఉండొచ్చని న్యాయమూర్తి బ్రెట్ క్యావనో అభిప్రాయపడ్డారు. అంతేకాదు.. ఆయన తన తీర్పులో భారత్‌పై విధించిన 25శాతం అదనపు సుంకాల గురించి కూడా ప్రస్తావించారు. చైనా, యూకే, జపాన్, ఇతర దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడానికి అధ్యక్షుడు ఈ సుంకాలను ఒక సాధనంగా ఉపయోగించుకున్నారు. రష్యా నుంచి చమురు కొంటున్న భారత్‌పై అదనంగా 25శాతం సుంకాలను విధించారు. రష్యా చమురు కొనబోమని భారత్ హామీ ఇవ్వడంతో ఆ సుంకాలను తొలగించారని క్యావనో గుర్తుచేశారు. ఇక.. ఈ తీర్పుతో అమెరికా స్టాక్ మార్కెట్ సూచీల్లో పెరుగుదల కనిపించింది. అంటే ఓ రకంగా మార్కెట్లు కూడా సుంకాల బారిన పడి విలవిల్లాడుతున్నాయని గుర్తించాలి. ట్రంప్ విధించిన టారిఫ్‌లతో అమెరికా ప్రభుత్వం గత ఏడాది ఏప్రిల్ నుంచి డిసెంబరు 14 దాకా 3,01,000 మందికిపైగా దిగుమతిదారుల నుంచి 133 బిలియన్ డాలర్లు అంటే రూ.12 లక్షల కోట్లు వసూలు చేసింది. ఆ తర్వాత నుంచి ఇప్పటిదాకా వసూలైన మొత్తం కూడా కలిపితే అది 175 బిలియన్ డాలర్ల రూ.16 లక్షలకోట్లకు పైగానే ఉంటుందని అంచనా. ఇవి ఓ దేశ బడ్జెట్‌కన్నా ఎక్కువే. ట్రంప్ ప్రారంభించిన ఈ వాణిజ్య యుద్ధం.. అమెరికా వాణిజ్య భాగస్వాములతో సంబంధాలను దెబ్బతీయడమే కాక, ఆర్థిక మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో తీవ్ర అనిశ్చితికి కారణమైంది. ట్రంప్ టారిఫ్ విధానాలు చట్ట విరుద్ధమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పినట్లైందని కెనడా అభిప్రాయపడింది. తీర్పు ప్రభావాన్ని అధ్యయనం చేస్తున్నామని యూరోపియన్ యూనియన్ తెలిపింది. పరిస్థితులు ఎలా ఉన్నా అమెరికాతో తమ ప్రత్యేక వ్యాపార, వాణిజ్య సంబంధాలు కొనసాగుతాయని బ్రిటన్ తెలిపింది. అమెరికాతో కలిసి పనిచేస్తామంది. ట్రంప్

టారిఫ్‌ల వల్ల నష్టపోయిన వ్యాపారసంస్థలు, డెమొక్రాట్ల పాలనలో ఉన్న 12 అమెరికా రాష్ట్రాలు కోర్టును ఆశ్రయించాయి. ట్రంప్ తన అధికార పరిధిని మించి ఈ చట్టాన్ని వాడారని, పన్నులు వేసే అధికారం అధ్యక్షుడికి లేదని దిగువ కోర్టు తీర్పు ఇచ్చింది. ట్రంప్ సర్కారు ఆ తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. సుప్రీం కూడా ఆ తీర్పును సమర్థించింది. ఈ తీర్పును వెలువరించిన ధర్మాసనంలో.. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు నియమించిన ముగ్గురు కన్జర్వేటివ్ జడ్జీలు ఉన్నారు. దీంతో తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా వస్తుందని చాలా మంది భావించారు. ట్రంప్ కూడా.. ఇది అమెరికా చరిత్రలోనే అత్యంత ముఖ్యమైన కేసుల్లో ఒకటని.. ఒకవేళ తీర్పు వ్యతిరేకంగా వస్తే అది దేశ ఆర్థిక వ్యవస్థకు గట్టి దెబ్బ అవుతుందని హెచ్చరించారు. అయితే ఈ దశలో ట్రంప్ మొండివైఖరి కారణంగా అమెరికా పెత్తనం చెలాయించాలన్న పట్టుదల కనిపిస్తోంది.

## జీవన రెడ్డి దారెటు...

జగిత్యాల కాంగ్రెస్‌లో సీనియర్ నేత టి.జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మధ్య నడుస్తున్న ఆధిపత్య పోరు ఇప్పుడు కేవలం నియోజకవర్గానికే పరిమితం కావట్లేదు. రాష్ట్ర రాజకీయాల్లో ఒక సంచలనంగా మారింది. దశాబ్దాలుగా కాంగ్రెస్ జెండాను మోస్తూ, పార్టీ కష్టకాలంలోనూ అండగా నిలిచిన ఒక సీనియర్ నేత.. నేడు సొంత పార్టీలోనే 'మనుగడ' కోసం పోరాడాల్సి రావడం తీవ్ర చర్చకు దారితీస్తోంది.తెలంగాణ రాజకీయాల్లో 'క్లీన్ ఇమేజ్' ఉన్న అతికొద్ది మంది నేతల్లో జీవన్ రెడ్డి ఒకరు. కానీ, ప్రస్తుతం ఆయన ఎదుర్కొంటున్న పరిస్థితులు ఒక విధమైన రాజకీయ సంక్షోభాన్ని తలపిస్తున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ, కేడర్ గొంతుకగా నిలిచిన ఆయనకు.. తన ప్రత్యర్థిగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్‌లోకి రావడమే పెద్ద దెబ్బగా మారింది.గత ఎన్నికల్లో సంజయ్ కుమార్ చేతిలో జీవన్ రెడ్డి ఓడిపోయారు. అయితే, రాజకీయ సమీకరణాల్లో భాగంగా సంజయ్ కుమార్‌ను పార్టీలోకి చేర్చుకోవడం జీవన్ రెడ్డి వర్గానికి మింగుడుపడలేదు. అప్పటి నుండి నియోజకవర్గంలో ప్రోటోకాల్ విషయంలోనూ, అభివృద్ధి పనుల విషయంలోనూ ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే వాతావరణం నెలకొంది. పార్టీ కోసం దశాబ్దాలుగా జెండాలు మోసిన కార్యకర్తలను కాదని, నిన్నగాక మొన్న వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తుంటే ఇక మా ఉనికి ఎక్కడ? అనే ప్రశ్న జీవన్ రెడ్డి మద్దతుదారుల నుండి బలంగా వినిపిస్తోంది.ఇటీవల జరిగిన మున్సిపల్ చైర్మన్ ఎన్నికలు ఈ విభేదాలను పతాక స్థాయికి తీసుకెళ్లాయి. పార్టీ అధిష్టానం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వర్గానికి కాకుండా, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గానికి చెందిన నేతకే చైర్మన్ పీఠం అప్పగించడం అగ్నికి ఆజ్యం పోసింది. ఈ క్రమంలో జీవన్ రెడ్డి తన అనుచరులను స్వతంత్రులుగా పోటీ చేయించి గెలిపించుకోవాల్సి రావడం, ఆయన పడుతున్న ఆవేదనకు అద్దం పడుతోంది. "ఇంకెంత కాలం ఈ అవమానాలు భరించాలి? పార్టీలో నా భవిష్యత్తు ఏంటో అర్థం కావడం లేదు" అని ఆయన బహిరంగంగా వ్యాఖ్యానించడం ఆయన మనస్తాపానికి నిదర్శనం. జీవన్ రెడ్డికి జరుగుతున్న అన్యాయంపై మరో సీనియర్ నేత జగ్గారెడ్డి స్పందించారు. "కష్టకాలంలో పార్టీని వీడని వారికి న్యాయం చేయాలి" అని అధిష్టానాన్ని కోరారు.జగిత్యాల ప్రజల్లో జీవన్ రెడ్డి పట్ల అపారమైన గౌరవం ఉంది. సామాన్య ప్రజలకు సైతం అందుబాటులో ఉండే 'మనసున్న నేత'గా ఆయనకు పేరుంది.

**తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాల్లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీరు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. మంత్రి పదవి ఆశించిన ఆయన, అది దక్కకపోవడంతో తన అసంతృప్తిని బాహాటంగానే వెళ్లగక్కుతున్నారు. కేవలం అసంతృప్తి వ్యక్తం చేయడమే కాకుండా, ఒకానొక దశలో ఏకంగా ముఖ్యమంత్రి పదవినే సవాల్ చేసే స్థాయికి ఆయన వ్యాఖ్యలు వెళ్లడం రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది.**

మంత్రి పదవి ఇవ్వకుంటే తానేంటో చూపిస్తానన్నట్లుగా ఆయన చేస్తున్న హెచ్చరికలు పార్టీలో అంతర్గత పోరును వీధికెక్కించాయి.రాజగోపాల్ రెడ్డి కేవలం మాటలకే పరిమితం కాకుండా, తెరవెనుక పావులు కదుపుతున్నారనే ప్రచారం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రాజగోపాల్ రెడ్డి దూకుడుగా వ్యవహరిస్తున్నా, అధిష్టానం ఇప్పటివరకు చూసీచూడనట్లు వ్యవహరిస్తోంది. అయితే, ఇప్పుడు పరిస్థితి చేతులు దాటిపోతోందని, ఆయన ఏకంగా ప్రభుత్వాన్ని బలహీనం చేసే దిశగా అడుగులు వేస్తున్నారని సంకేతాలు అందడంతో హైకమాండ్ అప్రమత్తమైంది. ఢిల్లీ పర్యటనలో ఉన్న రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య నేతలు ఈ వ్యవహారాన్ని ఇప్పటికే కేంద్ర పెద్దల దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరిస్తే సహించేది లేదని అధిష్టానం స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే పీసీసీ చీఫ్ చేసిన ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. రాజగోపాల్ రెడ్డిని పిలిపించి మాట్లాడతామని, ఆయన అభ్యంతరాలు ఏమిటో తెలుసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఇది ఒక రకంగా రాజగోపాల్

## ఎమ్మెల్యేలనూ కూడగడుతున్నారా



రెడ్డికి ఇస్తున్న చివరి హెచ్చరికగా భావించవచ్చు. సర్దిచెప్పే ప్రయత్నాలు విఫలమైతే, పార్టీ లైన్ దాటి వెళ్తున్న నేతపై కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడబోమనే సంకేతాన్ని పీసీసీ పంపింది. రాజగోపాల్ రెడ్డిని దారికి తెచ్చేందుకు అధిష్టానం త్వరలోనే ఒక స్పష్టమైన కార్యాచరణతో ముందుకు రానుంది.రాజగోపాల్ రెడ్డి గతాన్ని పరిశీలిస్తే, ఆయన గతంలో కూడా పార్టీని వీడి మళ్ళీ తిరిగి వచ్చిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పుడు ఆయన మళ్ళీ అదే బాట పడతారా లేక మంత్రి పదవి కోసం ఒత్తిడి తంత్రం మాత్రమే ఉపయోగిస్తున్నారా అనేది తేలాల్సి ఉంది. ఒకవేళ ఆయన శాంతించకపోతే, ఆయనపై వేటు వేయడం ద్వారా ఇతరులకు గుణపాఠం చెప్పాలని రేవంత్ రెడ్డి వర్గం భావిస్తోంది.

ఆందోళన కలిగిస్తోంది. తనకు అనుకూలంగా ఉన్న కొంతమంది ఎమ్మెల్యేలతో ఆయన నిరంతరం చర్చలు జరుపుతున్నారని, అవసరమైతే ఒక వర్గంగా విడిపోయే యోచనలో ఉన్నారని జోరుగా చర్చ సాగుతోంది. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి తన డిమాండ్లను నెరవేర్చుకోవడమే లక్ష్యంగా ఆయన ఈ వ్యూహాన్ని అమలు చేస్తున్నట్లు కనిపిస్తోంది. నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూ ఆయన చేస్తున్న విమర్శలు పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించేలా

రాజగోపాల్ రెడ్డి వైఖరి పార్టీకి బలమా లేక బలహీనతా అన్నది రాబోయే రోజుల్లో తేలనుంది. సీనియర్ నేతగా ఆయనకున్న బలాన్ని కాపాడుకుంటూనే, ముఖ్యమంత్రి పీఠాన్ని సవాల్ చేసే ధోరణిని అధిష్టానం ఎలా అణచివేస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. ఒకవేళ ఆయన దారికి రాకపోతే, కాంగ్రెస్ తనదైన శైలిలో ఆయనకు దారి చూపించే అవకాశం మెండుగా ఉంది.

# చంద్రగ్రహణం ఎఫెక్ట్.. దర్వేశిపురం యల్లమ్మ అమ్మవారి ఆలయం మూసివేత!

## చంద్రగ్రహణం కారణం ఆలయాల మూసివేత

## నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆలయాలు క్లోజ్ చేసిన పండితులు!



చంద్రగ్రహణం కారణంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆలయాలను మూసివేశారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయం సహా అన్ని ఆలయాలను పండితులు క్లోజ్ చేశారు. గ్రహణం వీడిన తర్వాత ఆలయం శుద్ధి చేసిన అనంతరం మళ్లీ ఆలయాలను తెరవనున్నట్లు ఆలయ పూజారులు వెల్లడించారు.

**దర్వేశిపురం యల్లమ్మ ఆలయం మూసివేత**

చంద్రగ్రహణం కారణంగా కనగల్లు మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన దర్వేశిపురం శ్రీ యల్లమ్మ అమ్మవారి ఆలయాన్ని పండితులు మూసివేశారు. ఈరోజు ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటలకు వరకు మూసివేస్తున్నట్లు తెలిపారు. తిరిగి రేపు (మార్చి 4, బుధవారం) ఉదయం 8 గంటలకు ఆలయ సంప్రోక్షణ తరువాత భక్తులకి దర్శనం భాగ్యం ఉంటుందన్నారు. ఆలయం మూసివేత కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి అంబటి నాగిరెడ్డి, ఆలయ ముఖ్య అర్చకులు నాగోజు మల్లాచారీ, అర్చకులు గాదె దామోదర్ రావు, చోల్లేటి శ్రీనివాసచారీ, జూనియర్ అసిస్టెంట్ కుసం ఉపేందర్ రెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

**దర్శనం కోసం వచ్చి వెనుదిరిగిన భక్తులు**


అటు ఇవాళ మంగళవారం కావడంతో భక్తులు యథావిధిగా యల్లమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు తరలివచ్చారు. అయితే, చంద్రగ్రహణం కారణంగా ఆలయాన్నిమూసివేయడంతో.. బయటే కొబ్బరికాయలు కొట్టి, అక్కడి నుంచే మొక్కుకుని వెళ్లిపోయారు.

## రాంపూర్ (కలన్) గ్రామంలో ఘనంగా హోలీ సంబరాలు



**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్ :** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం రాంపూర్(కలన్) గ్రామంలో మంగళవారం హోలీ పండుగను గ్రామ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.గ్రామ యువకులు,చిన్నారులు రంగులు పూసుకుంటూ,సాంప్రదాయ రంగులతో,రసాయన రంగులకు తావు లేకుండా హోలీ పండుగను జరుపుకున్నారు.ఒకరికొకరు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.సోమవారం రాత్రి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో కామ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామ సర్పంచ్ గుంట అనిత-హన్మండ్లు,ఉప సర్పంచ్ మందడి శ్రీధర్ రెడ్డి,గ్రామ ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## లింగోజిగూడెం గ్రామంలో హోలీ సంబరాలు



**చౌటుప్పల్ ,మార్చి 3, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మున్సిపాలిటీ 3వ వార్డు లింగోజిగూడెం గ్రామంలో హోలీ వేడుకలను మంగళవారం కౌన్సిలర్ పల్లె లావణ్య సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హోలీ సంబరాలను ప్రజలు కులమతాలకు అతీతంగా ఆనందంగా ఒకరినొకరు రంగులు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు . ఈ కార్యక్రమంలో మూడో వార్డు కౌన్సిలర్ పల్లె లావణ్య సురేందర్ రెడ్డి,వార్డు అధ్యక్షులు ఎర్రగోని లింగస్వామి యాదవ్, బండమీది మల్లేష్, పర్నె శివా రెడ్డి, మాందోరి సురేష్, బండమీది వెంకటేష్, నరేష్, నవీన్ యాదవ్, మహేష్, స్వామి, శంకర్, యాదయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## అటెండర్ కు ఆర్థిక సహాయం అందించి పూర్వ విద్యార్థులు

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 30 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న జి వెంకటయ్యకు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మాట ఇచ్చిన ప్రకారం ఆయనకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి వారి ఔదార్యాన్ని చాటుకున్నారు. గత 35 సంవత్సరాలుగా ప్రభుత్వం నుంచి ఎలాంటి ఉద్యోగం లేకుండా అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న వెంకటయ్య కుటుంబ స్థితిగతులను గమనించి ఈ పారితోషికం చెల్లించడం ఎంతో సంతోషకరమైన విషయం అని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో బి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ పండుగ సంబరాలు. పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి: ఏదులాపురం మున్సిపాలి(టీ పరిధిలో 7,28,29,30 వ వార్డులలో జిల్లా మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు ఘనం గా హోలీ పండుగను జరుపు కున్నారు.వసంత ఋతువుకు ఆహ్వానం చెడుపై విజయం సాధించిన తరుణం రంగు రంగుల సంబురాల వేడుక ప్రేమ ఐక్యత స్నేహానికి ప్రతీక.హానికరమైన రసాయనాలకు దూరంగా ఉండి, సహజ సిద్ధమైన రంగులను వాడి మనసు లను సప్తవర్ణ శోభితం చేసుకోవాలని కోరుకుంటూ. జిల్లా ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ మరియు 7 వ వార్డు కౌన్సిలర్ బుర్ర మహేష్, 29 వ వార్డు కౌన్సిలర్ వెంపటి ఉమా వెంకటేశ్వర్లు మున్సిప ల్ కాంగ్రెస్ నాయకులు నూకల రామ్మోహన్ రెడ్డి కొట్టం శిరీష రంజిత్ రెడ్డి,షాబాదు సైది రెడ్డి కళ్లెం శేషిరెడ్డి ఉపేంద్ర రెడ్డి రాకేష్ రెడ్డి సురేష్ రెడ్డి ప్రసాద్ రెడ్డి నరేష్ రమేష్ కిరణ్ సతీష్ రెడ్డి,వెంపటి కోటయ్య మురళి,శివలింగం భద్రా చారీ తదితరులు ఉన్నారు





## చౌటుప్పల్లో అంబరానంటిన హోలీ సంబరాలు

**చౌటుప్పల్,మార్చి 03, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ పురపాలక, మండల వ్యాప్తంగా హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. మంగళవారం హోలీ ఉత్సవాలలో భాగంగా వాడవాడలా చిన్న,పెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్నేహపూర్వక వాతావరణంలో ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హోలీ పర్వదినంతో వీధులన్నీ రంగుల మయంగా మారి సందడి వాతావరణం నెలకొన్నది. నాయకులు, ఉద్యోగులు రంగులు చల్లుకొని జీవితం రంగుల మాయం కావాలని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యువత డిజే పాటలకు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ కేరింతలు కోడుతూ వేడుకలు చేసుకున్నారు. రంగుల కేళి హోలీ వేడుకల్లో చిన్నారులు హ్యాపీ హోలీ అంటూ కేరింతలు కొడుతూ రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

## రుద్రమదేవి కమిటీ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు

**చౌటుప్పల్,మార్చ్ 03, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల పట్టణములోని రాణి రుద్రమదేవి కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం హోలీ పండుగను విద్యానగర్ కాలనీవాసులు ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. ఉదయం నుంచే రంగుల కేలి ప్రారంభమై చిన్నా, పెద్ద తేడా లేకుండా మహిళలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ, హోలీ అందరి జీవితంలో వెలుగులు నింపాలని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ హోలీ ఉత్సవాల్లో రాణి రుద్రమదేవి కమిటీ అధ్యక్షురాలు పోలోజు శ్రీలత,చుల్లేటి పద్మ,కొత్త గొల్ల అరుణ, పుట్ట రమణ, మేఘన, ప్రశాంతి, అర్చన, మాధవి, మహాశ్రీ,భువన,శివ సాయి,గణేష్,సహస్ర, లోహిత పాల్గొన్నారు.




## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో 2000-2001 బ్యాచ్ పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుల్కచర్లలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. గత 25 సంవత్సరాలలో తరగతి గదిలో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఇప్పుడు కొంతమంది ఉన్నత ఉద్యోగాలలో బిజినెస్ లలో స్థిరపడి 25 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఎంతో ఆనందాన్ని సంతోషాన్ని వ్యక్తం చేసిందని పలువురు వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. వారికి చదువు చెప్పిన గురువులను మర్చిపోకుండా వారిని కూడా ఈ ఆత్మీయ సమ్మేళనంలో సన్మానం చేసి గురువులను దైవంగా వారు కొలిచారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఆడ మగ తేడా లేకుండా ఒకరినొకరు పలకరించుకొని వారి స్థితిగతులను ఒకరినొకరు తెలుసుకొని సంతోషించారు. ముఖ్యంగా వారికి చదువు నేర్పిన ఉపాధ్యాయులు ఈ రాములు, కృష్ణయ్య, శ్రీశైలం నరసింహారెడ్డి తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

# ప్రభుత్వం సంజీవ స్వామి ఆలయ అభివృద్ధిని భూముల పరిరక్షణకు చర్యలు చేపట్టాలి

## బిజెపి నాయకులు ముకుంద నాగేశ్వర్



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** శ్రీ సంజీవ స్వామి దేవాలయ నిర్మాణం అభివృద్ధి అన్యాక్రాంతం అయిన మాన్యం భూములను ప్రభుత్వం రక్షించాలని బిజెపి పరిగి నియోజకవర్గ నాయకులు ముకుంద నాగేశ్వర్ పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా దోమ మండలం దొంగ ఎంకేపల్లి గ్రామంలో సంజీవయ్య స్వామి భూములను కాపాడాలని గ్రామస్తులతో నాయకులతో కలిసి రిలే నిరాహారదీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆలయ పునర్నిర్మాణం అభివృద్ధి ఆలయ భూముల పరిరక్షణ కోసం గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిరసన కార్యక్రమాలను నిర్వహించి ఆలయ నిర్మాణం భూముల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు చేపట్టే విధంగా కృషి చేయాలని వారు తెలిపారు.పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి ఎటువంటి భూములు లేని పరిగి వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి మార్పించి ఉత్సవాలు కార్యక్రమాలు నిర్వహించడంలో చూపిస్తున్న శ్రద్ధ ఆసక్తి సుమారు 100 ఎకరాల పైగా ఉన్న భూములు కలిగియున్న సంజీవ స్వామి ఆలయ అభివృద్ధికి భూముల పరిరక్షణకు చూపించకపోవడం బాధాకరమని వారు అన్నారు.దేవాలయ భూములు దశబ్దాలుగా అన్యాక్రాంతమవుతున్నా, ఆలయాలు శిథిలమవుతున్నా పట్టించుకోకుండా ఉన్నటువంటి ప్రస్తుత ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే ఆలయ అభివృద్ధి భూముల పరిరక్షణలో భాగస్వామ్యం కాకుండా పట్టించుకోకపోతే భూముల అన్యాక్రాంతంలో వారి భాగస్వామ్యం కూడా ఉన్నట్లుగా ప్రజలు భావించాల్సి వస్తుంది అన్న విషయాన్ని వారు గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రజల మద్దతుతో అధికారాన్ని అనుభవించిన అనుభవిస్తున్న తాజా మాజీ ఎమ్మెల్యేలు పరిగి నియోజకవర్గంలోని సంజీవ స్వామి, వేణుగోపాల స్వామి, అనంత పద్మనాభ స్వామి ఇంకా ఇతర ఎవయినా దేవాలయ భూములు ఉన్నా వాటిని గుర్తించి, ఫెన్సింగ్ వేయించి బోర్డులు ఏర్పాటు చేసి పరిరక్షించే విధంగా దేవాదాయ శాఖ ప్రభుత్వం చర్యలు చేపట్టే విధంగా కార్యాచరణను తీసుకోవాలని,ప్రజలు కూడా గుడికి వెళ్లి టెంకాయ కొట్టి, దేవునికి మొక్కి, కోరికలు తీర్చమని మొక్కులు చెల్లించి వెళ్లడమే కాకుండా దేవాలయ అభివృద్ధి భూముల సంరక్షణను కూడా ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఈ రిలే నిరాహార దీక్షలో వారు తెలిపారు.



# గంగిడి మనోహర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన బుడ్డ సురేష్

**చౌటుప్పల్, మార్చి 03, క్రైమ్ మిర్రర్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డిని మంగళవారం చౌటుప్పల మున్సిపాలిటీ 18 వ వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేష్, బూత్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం హోలీ పండుగను పురస్కరించుకొని మనోహర్ రెడ్డి కి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి జీవితాల్లో హోలీ కొత్త కాంతులను ఇస్తూ ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని కోరారు. కౌన్సిలర్ గా విజయం సాధించిన బుడ్డ సురేష్ ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చాగచంద్రశేఖర్ రెడ్డి, పోలింగ్ బూత్ అధ్యక్షులు కాసోజు కనుక చారి, మున్సిపల్ శాఖ ఉపాధ్యక్షులు రమాకాంత్ గౌడ్, కంచర్ల వెంకట్ రెడ్డి, పస్తం వెంకటేశా, కాసోజు గోపి తదితరులు పాల్గొన్నారు .

# మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ



**నూతనకల్( క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన పిర్నాక్ లక్ష్మి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు.నిరుపేద కుటుంబానికి

తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమల్ రావు మంగళవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామార్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం 100 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జటంగి సరిత కృష్ణ,మాజీ వార్డ్ మెంబర్లు బయ్య లింగయ్య యాదవ్, గాజుల ఉపేందర్,రైతు సమితి మాజీ కోఆర్డినేటర్ తూముల వెంకటేశ్వర్ రావు, సీనియర్ నాయకులు గాజుల విజయ్ కుమార్,కట్ట మల్లయ్య,బయ్య లింగయ్య,గాజుల మల్లయ్య,గాజుల సుదర్శన్,నెల్లుట్ల మల్లయ్య గాజుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# భర్తను హత్య చేసిన భార్యకు పది సంవత్సరాల జైలు శిక్ష విధించిన ఎల్‌బీనగర్ కోర్టు

**గండిపేట(క్రైం మిర్రర్):** చిన్న చిన్న గోడవల కారణంగా భర్తపై కిరోసిన్ పోసి నిప్పు అంటించి హత్యకు కారణమైన భార్యకు ఎల్‌బీనగర్ కోర్టు పది సంత్సరాల జైలు శిక్ష, మూడు వేల జరిమానా విధించింది. మైలార్‌దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం కాటేదాన్‌లోని పద్మశాలిపురంలో పి.రవి(26), భార్య లక్ష్మిలు ప్రేమించి వివాహం చేసుకున్నారు. వీరికి ఎలాంటి సంతానం లేదు. భార్య లక్ష్మి కల్లుతాగుతూ ఇద్దరు గోడవలు పడేవారు. ఈ నేపథ్యంలో 2017వ సంవత్సరం ఏప్రిల్ 6వ తేదీన సాయంత్రం ఇరువురి మధ్య గోడవ జరిగింది. భర్త రవి భార్య లక్ష్మిని వంట చేయమని అడిగాడు దీనికి నిరాకరించి తాను పుట్టింటికి వెళ్లిపోతానని బట్టలను సిద్ధం చేసుకోని బయలుదేరుతుంది. ఈ సమయంలో ఇద్దరు గోడవపడడంతో కోపంతో లక్ష్మి ఇంట్లోని కిరోసిన్‌ను తీసుకోని వచ్చి రవిపై పోసి నిప్పు అంటించింది. అరుస్తు బయటకు వెళ్లడంతో స్థానికులు గమనించి మంటలను ఆర్పివేసి పోలీసులకు సమాచారం అందించారు. 108 ద్వారా ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రాజు మరణించడంతో ఇప్పటి మైలార్‌దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టగర్ పి.జగదీశ్వర్ ఆదారాలను సేకరించి కోర్టులో సమర్పించారు. ఎల్‌బీనగర్‌లోని కోర్టులో జరిగిన విచారణలో న్యాయమూర్తి వై.సత్యేంద్ర లక్ష్మిని నిందితురాలిగా నిర్ధారించి పది సంవత్సరాల జైలు శిక్షతో పాటు 3 వేల రూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించకపోతే మరో రెండు నెలలు అదనంగా జైలు శిక్ష అనుభవించాని తీర్పు ఇచ్చారు.

# యువత క్రీడాకారులుగా ఎదగాలి చెరువుమాధారం మత్స్య సొసైటీ ఉపాధ్యాక్షుడు రాధాకృష్ణమూర్తి. నేలకొండపల్లి

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** యువత క్రీడాకారులుగా ఎదిగి గ్రామానికి పేరు తీసుకరావాలని చెరువుమాధారం మృత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి సూచించారు. నామవరం లో జరిగిన క్రికెట్ పోటీలో ప్రథమ స్థానం సాధించిన మంగాపురంతండా జట్టు ను మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... గ్రామీణ ప్రాంతా తండాకు చెందిన గిరిజనులు చదువులు, ఉద్యోగాలతో పాటు క్రీడలలో సత్తా చాటుతున్నారని. పేర్కొన్నారు. మంగాపురంతండా ను జిల్లాలోనే ఆదర్శంగా నిలిపేందుకు యువత ఏకతాటి పై ముందుకు సాగాలని సూచించారు. అందుకు అవసరమైన సహాయ సహాకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. గ్రామీణ సాయి నుంగ్ జాతీయ సాయి వరకు ఎదగాలని నిలిపేందుకు యువత ఏకతాటి పై ముందుకు సాగాలని సూచించారు. అందుకు అవసరమైన సహాయ



సహాకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడలలోనే కాకుండా సామాజిక సేవలు, గ్రామాభివృద్ధిలో కీలకంగా పని చేయాలని సూచించారు. యువత మొత్తం కు స్ఫూర్తిగా నిలవాలని సూచించారు. ఈ సందర్భంగా క్రికెట్ జట్టుకు సహకరించిన రాధాకృష్ణమూర్తి ని క్రీడాకారులు ఘనంగా సన్మానించారు.

# ఘనంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ 24వ వార్షికోత్సవం



## జర్నలిస్టుల ఐక్యతకు ప్రతీక

## యూనియన్లకు అతీతంగా వేడుక

క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :ఖమ్మం ప్రెస్ క్లబ్ 24వ వార్షికోత్సవ వేడుకలు మంగళ వారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించబడ్డాయి. జిల్లాలోని వివిధ జర్నలిస్టు యూనియన్లకు చెందిన సీనియర్ జూనియర్ విలేకరులు జర్నలిస్టు నేతలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తొలుత ప్రెస్ క్లబ్ వ్యవస్థాపక నిర్వాహకులు, సీనియర్ జర్నలిస్ట్ మోత్కూరి వెంకటేశ్వర్లును స్మరించు కుంటూ ఆయన చిత్రపటానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంతోటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.ఈ వేడుకల సందర్భంగా 5 కిలోల భారీ కేక్‌ను కట్ చేసి జర్నలిస్ట్ లకు పంచిపెట్టారు. స్నేహసౌహార్ద వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం ప్రెస్ క్లబ్ కుటుంబస్ఫూర్తిని ప్రతిబింబించింది. 24 ఏళ్ల ప్రస్థానంలో ప్రెస్ క్లబ్ సాధించిన విజయాలను స్మరించుకుంటూ సీనియర్ జర్నలిస్టుల సేవలను గుర్తు చేసుకున్నారు. సభలో ఐజేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నామ పురుషోత్తం టీజేఎఫ్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, టిడబ్ల్యూజేఎఫ్ ప్రెస్ క్లబ్ (హెచ్-2843) అధ్యక్షుడు అంతోటి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి మల్లెల శిల్ప తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ప్రెస్ క్లబ్ జర్నలిస్టులకు దేవాలయం లాంటిదన్నారు. బాధితుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కార మార్గాలు చూపడంలో ప్రెస్ క్లబ్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు, హక్కుల సాధనకోసం యూనియన్లకతీతంగా ఇదే తరహాలో ఐకమత్యంతో పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంతోష్ చక్రవర్తి జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్‌తో పాటు గెంటెల కుమార్ ఎలుగోటి వెంకట్ కప్పల మధు నల్ల రాకేష్, జిల్లెల్ల మల్లేష్ షేక్ సోనియా చిన్నంశెట్టి రాంబాబు బుర్ర శ్రీనివాస్ కళ్యాణం ప్రగాని గోపీచంద్ షేక్ నాగుల్ మీరా వేల్పుల జ్యోతి శీలం కరుణాకర్ రెడ్డి గౌరవరపు జగదీష్ శ్రీనివాస్ మొగిలి నాగేశ్వరరావు దునక శ్రీనివాసరావు మద్దెల చిన్ని టి.బిక్షం నీరుడు రాంబాబు పాగ యోనా కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సన్మాన కార్యక్రమ గోడ పత్రిక ఆవిష్కరణ

**గండిపేట(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు మాదిగ ఎంప్లాయిస్ తెలంగాణ రాష్ట్ర సభ్యులు తెలిపారు. ఈ మేరకు మంగళవారం రాజేంద్రనగర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ నెల 6వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నిర్వహించనున్న సన్మాన కార్యక్రమ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాదిగ ఎంప్లాయిస్ తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో వ్యవసాయ ఉద్యాన, పశు వైద్య విద్యాలయాల అధ్యాపకులు, వ్యవసాయ ఉద్యాన, పశు సంవర్థక శాఖ ఉద్యోగులు సంయుక్తంగా విడుదల చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఈ నెల 6వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు శిల్పకళా వేధిక హైటెక్‌సిటీలో నిర్వహిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి ప్రొఫెసర్ అండ్ హెచ్‌ఓడి డాక్టర్ బి.విద్యాసాగర్, డాక్టర్ జి.మనోజ్‌కుమార్, వ్యవసాయ శాఖ నుంచి వికారాబాద్ డిస్టిక్ అగ్రికల్చర్ ఆఫీసర్ టి.రాజారత్నం, వ్యవసాయ అధికారి తులసీరామ్, పశువైద్య విశ్వవిద్యాలయం నుంచి డాక్టర్ ఆర్.ఎస్.ప్రసన్నకుమార్ విశ్రాంత ప్రొఫెసర్, డాక్టర్ కె.వెంకటరమణ, ప్రొఫెసర్‌లు డాక్టర్ ఎం.వి.గోపాలకృష్ణ, డాక్టర్ ఏ.సుధీర్‌బాబు, డాక్టర్ సంపత్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ రాజేష్‌బాబు, పశు సంవర్థక శాఖ నుంచి డాక్టర్ నాగయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో మాదిగ ఉద్యోగులు అందరూ భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పాలిట శాపంగా మారుతుంది

## పేదల ఇళ్లను కూల్చాలనే నిర్ణయం హేయమైన చర్య

## కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిర్ణయానికి తగిన మూల్యం చెల్లించకతప్పదు

## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**గండిపేట(క్రైం మిర్రర్):** మూసీ ప్రక్షాళన పేరుతో అనేక భవనాలను ప్రక్షాళన చేసేందుకు నిర్ణయం తీసుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ హేయమైన చర్యకు నిదర్శనమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. నార్సింగిలో మూసీ నదిని అక్రమించి నిర్మిస్తున్న భారీ రియల్ ఎస్టేట్ వెంచర్‌పై చర్యలు చేపట్టాలని కోరుతూ స్థానికులతో కలిసి ఆమె ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మూసీ సుందరీకరణలో భాగంగా కాంగ్రె ప్రభుత్వం గాంధీ బొమ్మ పెడతామని చెప్పి మధ్య తరగతి ప్రజల ఇళ్ల మీదకి వెళ్లే ప్రయత్నం చేస్తుందన్నారు. మూసీ నదిలో అక్రమంగా నిర్మిస్తున్న ఈ రియల్ ఎస్టేట్ వెంచర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. పేదలకు ఒక న్యాయం పెద్దలకు ఒక న్యాయమా అని నిలదీశారు. ప్రభుత్వం వెంటనే మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌ంట్ వాసులకి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు పెదవారు అంటే అలుసుగా ఉందన్నారు. ఈ నిర్మాణం అక్రమం కాదు అని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వచ్చి చెప్పాలన్నారు. ఇక వేళ ఇది సక్రమమైన నిర్మాణం అంటే మధు పార్క్ రిడ్జ్ కుటుంబాలకు ఇందులో ఇల్లులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోలీసులు బలప్రయోగంతో తమను అరెస్టు చేయడం అన్యాయమన్నారు. మూసీ నది మధ్యలో పెద్దవాళ్లు కడుతున్న బిల్డింగ్‌లను వదిలిపెట్టి పేదవాళ్ల బిల్డింగులు కూలగొడుతున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇక్కడ నిర్మాణాలను అనుమతి ఇచ్చింది, దానినే కాంగ్రెస్ కొనసాగిస్తుందన్నారు. పెద్దల పక్షానే ప్రభుత్వాలు ఉన్నాయని చెప్పడానికి ఇదే నిదర్శనమన్నారు. మూసీ రివర్ బెడ్‌లో ఉన్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం లేదన్నారు. అదే వెలుగు మట్లలో పేదలు వేసుకున్న గుడిసెలను బలవంతంగా కూల్చేశారన్నారు. హైదరాబాద్ శివారులో పేదల ఇండ్లను కూల్చేసినందుకు ఈ ప్రభుత్వం తప్పకుండా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. రేపు అయినా హైడ్రా బుల్‌డోజర్లు ఇక్కడికి వస్తేనే రంగనాథ స్పందించి చర్యలు తీసుకుంటేనే ఈ ప్రభుత్వం పేదల పక్షాన ఉన్నదని మేం భావిస్తామన్నారు. ఇతర నిర్మాణాలకు మూసీ ఒడ్డు నుంచి 30 మీటర్ల దూరం ఉండాలనే నిబంధనలు విధిస్తున్న ప్రభుత్వం కొందరు పెద్దల భవనాలు ఐదు మీటర్ల దూరంలోనే ఉన్న అనుమతులు ఇస్తున్నారంటే ఎంతటి అక్రమాలు జరుగుతున్నాయో తేలిపోతుందన్నారు. ఈ అక్రమ నిర్మాణాలపై జాగృతి న్యాయపోరాటం చేస్తుందని ఆమె స్పష్టం చేశారు.





## నూతనకల్ మండలంలో ఘనంగా హోలీ వేడుకలు

**నూతనకల్(క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో హోలీ పండుగను మంగళవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే యువత, చిన్నారులు రంగులతో ఒకరిపై ఒకరు చల్లుకుంటూ కేరింతలతో మునిగిపోయారు. గ్రామాల్లోని ప్రధాన వీధుల్లో పెద్దలు, మహిళలు చిన్నారులు కూడా రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.సమాజంలో ఐకమత్యం, స్నేహభావం పెంపొందించేందుకు హోలీ పండుగ దోహదపడుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. రంగుల పండుగగా ప్రసిద్ధి చెందిన హోలీ నూతనకల్‌లో ఆనందంగా, శాంతియుతంగా ముగిసింది.

## కాటేదాన్ డివిజన్‌లో ఘనంగా హోలీ సంబరాలు

### కామ దహనంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ కురుమ





**గండిపేట(క్రైం మిర్రర్):** కాటేదాన్ డివిజన్‌లో హోలీ వేడుకలు అత్యంత ఉత్సాహగా, సంప్రదాయబద్ధంగా జరిగాయి. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా స్థానిక ప్రజలందరూ ఏకమై కాముడి దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అగ్ని దేవుడికి పూజలు నిర్వహించి, రంగులు పూసుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకల్లో కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెకటటేష్ కురుమ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోలీ పండుగ ప్రజల మధ్య సోదరభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తుందని కొనియాడారు. ప్రతి ఒక్కరు విభేదాలను వీడి రంగుల పండుగను ఆనందంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. డివిజన్ అభివృద్ధిలో ప్రజల కష్టసుఖాల్లో తాను ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శర్మజి, ఠాకూర్, అంబాదాస్, కిరణదుకాణం అంబాదాస్, సునీత, మౌను, స్థానిక నాయకులు, యువకులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని హోలీ పాటలకు నృత్యాలు చేస్తూ సందడి చేశారు.

# మానవ సేవే మాధవ సేవా సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు






**గండిపేట(క్రైం మిర్రర్):** బోడుప్పల్ మునిసిపల్ పరిధిలోని ద్వారకా నగర్‌లో ఉన్న "అమ్మ ఆసరా" అనాథ ఆశ్రమం హోలీ పండుగ రోజున రంగులతోనే కాక, ప్రేమతో, పరమానందంతో కళకళలాడింది. రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన మానవ సేవే మాధవ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమం అక్కడి వృద్ధులు, మానసిక వికలాంగుల జీవితాల్లో ఒక ప్రత్యేకమైన వెలుగును నింపింది. సాధారణంగా హోలీ అంటే రంగుల పండుగ. కానీ ఈసారి ఈ పండుగకు మరో అర్థం వచ్చింది -- మానవత్వపు రంగులు. సంస్థ సభ్యులు స్వయంగా ఆశ్రమవాసులకు అన్నం వడ్డించి, వారితో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. వారి ముఖాల్లో కనిపించిన చిరునవ్వులు సేవకులకు నిజమైన హోలీ ఆనందాన్ని ఇచ్చాయి.ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ,మన సమాజంలో ఉన్న ప్రతి వృద్ధుడు, ప్రతి అనాథ మన కుటుంబ సభ్యులే. వారికి ప్రేమ, ఆదరణ, ఆప్యాయత అందించడం మన బాధ్యత. మానవ సేవే మాధవ సేవ అనే నినాదంతో మేము ఈ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం,అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోంత్యాల శ్రీనివాస్, కీలుగు హేమలత దినేష్, పెద్దపోలే పల్లి లక్ష్మి రాములు, షామార్తి పద్మాలత, కస్తూరి విజయలక్ష్మి, శివరెడ్డి తదితరులు పాల్గొని సేవా భావాన్ని చాటారు.హోలీ పండుగ మన జీవితాల్లో రంగులు నింపుతుంది. కానీ ఇలాంటి సేవా కార్యక్రమాలు మన హృదయాల్లో వెలుగులు నింపుతాయి. సమాజానికి అవసరమైనది కేవలం దానం కాదు దయ, ప్రేమ, బాధ్యత. ప్రతి ఒక్కరూ కొంత సమయం, కొంత సహాయం అందిస్తే సమాజం మరింత అందంగా మారుతుందన్నారు.

# ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన

### కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నీరుడు శేఖర్‌ముదిరాజ్






గండిపేట(క్రైం మిర్రర్): యోగక్షేమం వహామ్యహం ఛారిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం ద్వారా కాటరాక్ట్ ఆపరేషన్ చేయించుకున్న 14 మంది లబ్ధిదారులను సాధురం కంటి ఆసుపత్రిలో నిరుడు శేఖర్ ముదిరాజ్ పరామర్శించారు. ఈ సందర్భంగా యోగక్షేమం ట్రస్ట్ ఫౌండర్ కృష్ణమూర్తి గారితో కలిసి ఆసుపత్రికి వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ అనంతరం వారు ఎలా ఉన్నారో తెలుసుకుంటూ వైద్యులతో మాట్లాడి వారికి అందించిన వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి అవసరమైన అన్ని చికిత్సలు, సౌకర్యాలు సక్రమంగా అందుతున్నాయా అనే విషయాన్ని కూడా వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆరోగ్యం మెరుగుపడిన వారందరినీ డిశ్చార్జ్ చేయించారు. ఈ సందర్భంగా శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో యోగక్షేమం వహామ్యహం ఛారిటీ ట్రస్ట్ తరచూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తుందని తెలిపారు. ముఖ్యంగా కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి కాటరాక్ట్ ఆపరేషన్లు చేయించడం ద్వారా అనేక మందికి మళ్లీ చూపు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి ప్రజలకు ఉపయోగపడే విధంగా కృషి చేస్తామని ఆయన తెలిపారు. యోగక్షేమం ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవలను అభినందిస్తూ కిస్మత్‌పూర్ డివిజన్ ప్రజలకు ఉచితంగా ఆపరేషన్ చేసి చూపు మెరుగుపడేలా చేసినందుకు సాధురం ఆసుపత్రి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఖమేనీ హత్యపై మౌనమెందుకు?

### మోడీ తీరుపై మండిపడ్డ సోనియాగాంధీ

న్యూఢిల్లీ: ఇరాన్ అధ్యక్షుడు అయాతుల్లా అలీ ఖమేనీ హత్యపై మోడీ ప్రభుత్వం మౌనం వహించడంపై కాంగ్రెస్ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ మౌనం వహించడం తటస్థంగా లేదని, బదులుగా ఇది పరాజయమని అన్నారు. భారత విదేశాంగ విధాన లక్ష్యము, విశ్వసనీయతపై సందేహం లేవనెత్తుతోందని అన్నారు. బ్జడెట్ సమావేశాల రెండవ భాగం కోసం పార్లమెంట్ తిరిగి సమావేశమైనపుడు, అంతర్జాతీయ వ్యవస్థ విచ్చిన్నంపై ప్రభుత్వ 'ఇబ్బందికరమైన నిశ్శబ్దం' గురించి బహిరంగంగా మరియు ఎగవేయకుండా చర్చించాలని అన్నారు. జాతీయ మీడియాలో ప్రచురితమైన తన వ్యాసంలో సోనియాగాంధీ మాట్లాడుతూ.. నైతిక బలాన్ని మనం తిరిగి కనుగొని దానిని స్పష్టత మరియు నిబద్ధతతో వ్యక్తీకరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇరాన్ అధ్యక్షుడు ఖమేనీని హత్య చేసపినట్లు అమెరికా మరియు ఇజ్రాయిల్ ధృవీకరించింది. అమెరికా, ఇరాన్ మధ్య కొనసాగుతున్న చర్చల సమయంలో దేశాధినేతను హత్య చేయడం సమకాలీన అంతర్జాతీయ సంబంధాల్లో తీవ్ర చీలికను సూచిస్తుందని అన్నారు.

# ఇన్సూరెన్స్‌తోపాటు ఈక్విటీ.. కొత్త మ్యూచువల్ ఫండ్స్ ఇవే..





అంతర్జాతీయంగా ఈక్విటీల్లో ఇన్వెస్ట్ చేసే అవకాశాన్ని కల్పించే దిశగా టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ 'టాటా ఏఐఏ గ్లోబల్ ఈక్విటీ ఫండ్'ను ఆవిష్కరించింది. ఈ న్యూ ఫండ్ ఆఫర్ మార్చి 5 వరకు అందుబాటులో ఉంటుంది. జీవిత బీమా రక్షణ కల్పించడంతో పాటు గ్లోబల్ ఈక్విటీల్లో పెట్టుబడుల ద్వారా దీర్ఘకాలికంగా మూలధన వృద్ధికి కూడా దోహదపడేలా ఇది ఉంటుంది. టాటా ఏఐఏ శుభ్ గ్లోబల్ ఇన్వెస్ట్ లాంటి యూనిట్ లింక్డ్ పథకాల ద్వారా ఈ ఫండ్ అందుబాటులో ఉంటుంది. ప్రధానంగా ఈ ఫండ్ నిధుల్లో 70%100% వరకు భాగాన్ని గ్లోబల్ ఈక్విటీల్లో, మిగతా భాగాన్ని డెట్, మనీ మార్కెట్ సాధనాల్లో ఇన్వెస్ట్ చేస్తారు.

### ట్రస్ట్ ఎంఎఫ్ మిడ్‌క్యాప్ ఫండ్

ప్రధానంగా మిడ్‌క్యాప్ కంపెనీల్లో ఇన్వెస్ట్ చేసేందుకు ట్రస్ట్ మ్యూచువల్ ఫండ్ కొత్తగా మిడ్ క్యాప్ ఫండ్‌ని ఆవిష్కరించింది. ఇది మార్చి 13 వరకు అందుబాటులో ఉంటుంది. మార్కెట్ క్యాపిటలైజేషన్‌పరంగా 101 నుంచి 250 ర్యాంకుల వరకు ఉండే సంస్థల షేర్లు, ఈక్విటీ సంబంధ సాధనాల్లో ఇన్వెస్ట్ చేస్తుంది. దీనికి నిఫ్టీ మిడ్‌క్యాప్ 150 టీఆర్ఐ ప్రామాణికంగా ఉంటుంది. దేశీయంగా తయారీ, ఆర్థిక సేవలు తదితర రంగాలకు చెందిన పలు మిడ్ క్యాప్ కంపెనీలు గణనీయంగా రాణిస్తున్నాయని సంస్థ తెలిపింది. గత అయిదేళ్లలో ఈ విభాగంలోని 37 కంపెనీలు మూడు రెట్లు రాబడులు అందించాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో మిడ్‌క్యాప్ కంపెనీల వృద్ధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఈ ఫండ్ ఉపయోగపడుతుందని సంస్థ సీఈవో సందీప్ బాగ్లా తెలిపారు.

### ఐసీఐసీఐ ప్రు లైఫ్ డివిడెండ్ లీడర్స్ 50 ఇండెక్స్ ఫండ్

యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్స్ (యులిప్) కింద ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ కొత్తగా డివిడెండ్ లీడర్స్ 50 ఇండెక్స్ ఫండ్‌ని ప్రవేశపెట్టింది. నిలకడగా డివిడెండ్లను చెల్లించే ట్రాక్ రికార్డుతో ఫండమెంటల్‌గా పటిష్టంగా ఉన్న స్టాక్స్‌లో ఇన్వెస్ట్ చేయడం ద్వారా దీర్ఘకాలికంగా మెరుగైన రాబడులు అందించడం దీని లక్ష్యం. బీఎస్ఈ 500 నుంచి ఎంపిక చేసిన 50 కంపెనీల ఇండెక్స్‌ని ఇది ట్రాక్ చేస్తుంది. ఐసీఐసీఐ ప్రు సిగ్నేచర్ అష్యూర్, స్మార్ట్‌కిడ్ అష్యూర్, స్మార్ట్ ఇన్సూరెన్స్ ప్లాన్ ప్లస్ (సిప్ ప్లస్) తదితర పథకాలతో ఇది లభిస్తుంది.



# టాటా ఏఐజీ కొత్త ఇన్సూరెన్స్ ప్లాన్

ముంబై: టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ 'యాక్సిడెంట్ సూపర్ గార్డ్ ప్లస్' ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. ప్రమాదాల్లో సమగ్ర ఆర్థిక రక్షణను అందించే వ్యక్తిగత ప్రమాద బీమా ప్లాన్ ఇదని, దేశంలో ఏటా ప్రమాదాల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో దీన్ని తీసుకొచ్చినట్టు ప్రకటించింది. వ్యక్తుల ఆదాయం, అప్పులు, జీవనశైలి రిస్క్‌లకు అనుగుణంగా కవరేజీని ఎంపిక చేసుకోవచ్చు. ప్రమాద మరణం, శాశ్వత పాక్షిక, పూర్తి వైకల్యంలో ఏక మొత్తంలో బీమా పరిహారం లభిస్తుంది. ప్రమాదాల కారణంగా అత్యవసర వైద్యం కోసం ఆస్పత్రిలో చేరాల్సి వస్తే అయ్యే ఖర్చులకు రీయింబర్స్‌మెంట్ పొందొచ్చు. లోన్ షీల్డ్ (రుణాల కోసం), ఈఎంఐ ప్రొటెక్షన్, పెట్‌కేర్ పేరుతో ఐచ్ఛిక కవరేజీలు కూడా అందుబాటులో ఉన్నాయి. ఐదేళ్ల కాల వ్యవధిపై వ్యక్తులు, కుటుంబ సభ్యులు ఈ ప్లాన్‌ను తీసుకోవచ్చు. వేతన జీవులకు ప్రీమియంలో అదనపు డిస్కౌంట్ లభిస్తుంది.

# పెరిగిన గ్యాస్ ధరలు.. 19 కిలోల సిలిండర్ కొత్త రేటు..




మార్చి నెలకు ఎల్పీజీ (లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్) ధరలను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు సవరించాయి. దేశవ్యాప్తంగా కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ల ధరలు రూ.28 నుంచి రూ.31 వరకు పెరిగాయి. అయితే 14 కిలోల గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పు లేకపోవడం సాధారణ వినియోగదారులకు కొంత ఉపశమనం కలిగించే అంశం. రాజధాని ఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధర రూ.1740.50 నుంచి రూ.1768.50కు పెరిగింది. కోల్‌కతాలో ధర రూ.1844.50 నుంచి రూ.1875.50కు చేరింది. ముంబైలో రూ.1692 నుంచి రూ.1720కు పెరిగింది. అలాగే చెన్నైలో కమర్షియల్ సిలిండర్ ధర రూ.1899.50 నుంచి రూ.1929కు, హైదరాబాద్‌లో రూ. 1,962.50 నుంచి రూ. 1,990.50కు విశాఖపట్నంలో రూ. 1,791.50 నుంచి రూ. 1,822.50కు పెరిగినట్లు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు వెల్లడించాయి. ఆయిల్ కంపెనీల తాజా వివరాల ప్రకారం 14.2 కిలోల గృహ ఎల్పీజీ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పు లేదు.ఢిల్లీలో ఇది రూ.853కు అందుబాటులో ఉంది. కోల్‌కతాలో రూ.951గా కొనసాగుతోంది. ముంబైలో రూ.852.50గా ఉంది. లక్నోలో గృహ సిలిండర్ ధర రూ.890.50గా కొనసాగుతోంది. హైదరాబాద్‌లో రూ. 905, విశాఖపట్నంలో రూ. 861లుగా ఉంది.




# రూ.3 లక్షలు దాటేసిన వెండి

బంగారం ధరలు అమాంతం పెరుగుతూ.. పసిడి ప్రియులకు షాకిస్తున్న వేళ, వెండి రేటు కూడా కొండెక్కుతోంది. ప్రస్తుతం దేశంలోని ప్రధాన నగరాల్లో సిల్వర్ రేటు ఎలా ఉంది?, వెండి ధర పెరగడానికి ప్రధాన కారణాలు ఏమిటనేది ఇక్కడ, ఈ కథనంలో వివరంగా తెలుసుకుందాం. హైదరాబాద్, విజయవాడలో కేజీ వెండి ధర రూ. 3.15 లక్షలకు చేరుకుంది. ముంబై, బెంగళూరు, చెన్నైలలో కూడా ఇదే ధరలు కొనసాగుతున్నాయి. దేశంలోని ఇతర ఇతర ప్రధాన నగరాలతో పోలిస్తే.. సాధారణంగా ఢిల్లీలో వెండి రేటు కొంత తక్కువగానే ఉండేది. కానీ ఇప్పుడు ఇక్కడ కూడా కేజీ సిల్వర్ ధర రూ. 3.15 లక్షలకు చేరుకుంది.

### వెండి ధరలు పెరగడానికి కారణాలు

ప్రస్తుతం సిల్వర్ ధరలు భారీగా పెరగడానికి ప్రధాన కారణం.. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం. యుద్ధం కారణంగా.. పెట్టుబడిదారులు బంగారం, వెండి వంటి లోహాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. యుద్ధం కాకుండా.. ఎలక్ట్రానిక్స్, సోలార్ ప్యానెల్స్, మెడికల్ యాక్ససరీస్ వంటి రంగాల్లో వెండికి భారీ డిమాండ్ ఉంది. డిమాండ్ ఎప్పుడైతే పెరుగుతుందో.. దానికి తగిన విధంగా సరఫరా ఉండాలి. సరఫరా తగ్గితే.. ధరలు తప్పకుండా పెరుగుదల దిశగా పరుగులు పెడతాయి. రాజకీయ, భౌగోళిక కారణాల వల్ల భారీగా పెరుగుతున్న వెండి రేటు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇదే జరిగితే సామాన్యులకు వెండి దూరమైపోతుంది.




# లగ్జరీ కార్ల సంస్థ మెర్సిడెస్ బెంజ్ సరికొత్త వీ క్లాస్

**లగ్జరీ కార్ల సంస్థ మెర్సిడెస్ బెంజ్ మార్కెట్లోకి సరికొత్త వీ-క్లాస్‌ను విడుదల చేసింది. లాంగ్ వీల్ బేస్, ఎయిర్‌మాటిక్ సస్పెన్షన్, లగ్జరీ సీట్లతో కూడిన ఈ కారు ప్రైవేట్ సూట్ ఆన్ వీల్స్‌గా ఉండనుందని మెర్సిడెస్ బెంజ్ ఇండి యా ఎండీ, సీఈఓ సంతోష్ అయ్యర్ అన్నారు. డీజిల్, పెట్రోల్ వేరియంట్లలో అందుబాటులో ఉండనున్న ఈ కారు పరిచయ ధర రూ.1.4 కోట్లు (ఎక్స్‌షోరూమ్).**

# ట్రావెల్.. క్యాన్సిల్

**పశ్చిమాసియాలో ఉద్రిక్తతలతో 25% బుకింగ్స్ రద్దు, రీషెడ్యూలింగ్ : ఐఏటీవో**




న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తత పరిస్థితులతో అటువైపు వెళ్లాల్సిన వారు తమ ప్రయాణాలను వాయిదా వేసుకుంటున్నారు. ఫ్లయిట్లను డైవర్ట్ చేసే రిస్కులు ఉండటం, ప్రయాణాలకు పట్టే వ్యవధిపై అనిశ్చితి నెలకొనడం, బీమా నిబంధనలపై సందేహాలు మొదలైన అంశాలు ట్రావెలర్ల సెంటిమెంటుపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. దీనితో 2025% బుకింగ్స్ రద్దు లేదా రీషెడ్యూల్ అవుతున్నాయని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టూర్ ఆపరేటర్స్ (ఐఏటీవో) వెల్లడించింది. గల్ఫ్ ట్రాన్సిట్ హబ్‌లు, సమీప ప్రాంతాల్లోని రూట్లకు ఇవి పరిమితమైనట్లు వివరించింది. గగనతలంపై ఆంక్షలు కొనసాగినా, పరిస్థితి మరింత తీవ్ర రూపు దాల్చినా వేసవి సీజన్‌లో ప్రయాణాలపై కూడా ప్రభావం పడొచ్చని ఐఏటీవో ప్రెసిడెంట్ రవి గొసెయిన్ తెలిపారు. సమీప భవిష్యత్తులో పశ్చిమాసియా దేశాలకు, లేదా ఆ ప్రాంతం మీదుగా ఇతర దేశాలకు బుక్ చేసుకున్న వారు తమ ప్రణాళికలను వాయిదా వేసుకుంటున్నట్లు ట్రావెల్ బుకింగ్ అగ్రిగేటర్ మేక్‌మైట్రిప్ తెలిపింది. ఆయా ఎయిర్‌లైన్స్ పాలసీల ప్రకారం తేదీలను మార్చుకునే విషయంలో సహాయ సహకారాలు అందిస్తున్నట్లు వివరించింది. అలాగే, అబుదాబి, దుబాయ్‌లో ప్రస్తుతం ఉన్న ట్రావెలర్లకు స్థానిక ప్రభుత్వాలు జారీ చేసే నోటిఫికేషన్ల ఆధారంగా అప్‌డేట్స్‌ని అందిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు నిశాంత్ పిట్టీ తెలిపారు. ప్రభావిత ప్రయాణికులను సురక్షితంగా తీసుకొచ్చేందుకు ఒమన్ నుండి భారత్‌కి చార్టర్ ఫ్లయిట్స్ నడిపే యోచనలో ఉన్నట్లు వివరించారు. భౌగోళిక, రాజకీయ పరిస్థితులను బట్టి అంతర్జాతీయ ట్రావెల్‌కి స్వల్పకాలిక సవాళ్లు ఎదురైనా, దేశీయంగా మాత్రం టూరిజానికి డిమాండ్ పటిష్టంగానే కొనసాగవచ్చన్నారు.

### చమురు భగ్గు..

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల దెబ్బతో ముడిచమురు సరఫరాపై నీలినీడలు కమ్ముకోవడంతో క్రూడాయిల్ ధరలు భగ్గుమన్నాయి. అంతర్జాతీయంగా ప్రామాణికమైన బ్రెంట్ క్రూడ్ రేటు బ్యారెల్‌కి 8.6 శాతం ఎగిసి 79.11 డాలర్లకు, నైమెక్స్ ఆయిల్ ధర 7.6 శాతం పెరిగి 72.12 డాలర్లకు ఎగిసింది. ప్రధాన సరఫరాదారైన ఖతర్ ఉత్పత్తి నిలిపివేయడంతో యూరప్‌లో సహజ వాయువు ధర 40 శాతం పైగా పెరిగింది. క్రూడాయిల్, గ్యాస్ రవాణాకు కీలకమైన హార్ముజ్ జలసంధిలో ట్యాంకర్ల రాకపోకలకు ఆటంకాలు ఏర్పడటంతో రేట్లు మరింత భారీగా పెరగొచ్చనే అంచనాలు నెలకొన్నాయి. హార్ముజ్‌ని పూర్తిగా మూసివేస్తే ఆయిల్ ధర 90 డాలర్లు, అటు పైన 100 డాలర్లకి కూడా ఎగియొచ్చని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అదే జరిగితే అమెరికా సహా చాలా దేశాల్లో ద్రవ్యోల్బణం భారీగా పెరుగుతుందని విశ్లేషకులు తెలిపారు. ముడిచమురు ధరలు స్థిరంగా 15 డాలర్లు పెరిగితే, యూరప్‌లో ద్రవ్యోల్బణం అర శాతం మేర పెరుగుతుందని బెరెన్‌బర్గ్ బ్యాంక్ అంచనా వేసింది. ఈ పరిణామాలన్నీ ప్రపంచ వృద్ధిని దెబ్బతీస్తాయని పేర్కొంది. అయితే, అమెరికాలో నవంబర్‌లో మిడ్‌టర్మ్ ఎన్నికల ముందు ప్రతికూల పరిస్థితులను ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇష్టపడకపోవచ్చు కాబట్టి ఇంధన రేట్లను మళ్లీ కిందికి దింపేందుకు ప్రయత్నించవచ్చని తెలిపింది.



# పెట్టుబడులకు చక్కని వైవిధ్యం

పెట్టుబడులకు వైవిధ్యం ఎంతో అవసరం. దీని వల్ల నష్టాల రిస్కును గణనీయంగా తగ్గించుకోవచ్చు. అన్ని పెట్టుబడులను ఒకే చోట పెట్టడం కంటే.. వివిధ విభాగాల్లో ఇన్వెస్ట్ చేయడం వల్ల నష్టాల రిస్క తగ్గుతుంది. ఒకే ఫండ్‌తో చక్కని వైవిధ్యం కోరుకునే వారికి పరాగ్ పారిఖ్ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ చక్కగా సరిపోతుంది. దీర్ఘకాలంలో స్థిరమైన రాబడులతో, తక్కువ నష్టాల రిస్క్‌తో ఈ పథకం మెరుగ్గా రాణిస్తోంది. ఈ పథకానికి మంచి రాబడుల చరిత్రే ఉంది. ఈ పథకం 2013లో ఆరంభం కాగా, నాటి నుంచి నేటి వరకు ఏటా సగటున 19 శాతం చొప్పున రాబడులను అందించింది. గత ఐదేళ్లలోనూ రాబడి ఇదే స్థాయిలో ఉంది. మూడేళ్లలో మాత్రం ఏటా 20.94 శాతం చొప్పున, ఏడాది కాలంలో 10 శాతం మేర పెట్టుబడులపై ప్రతిఫలాన్ని అందించింది. ఫ్లెక్సీక్యాప్ విభాగం సగటు రాబడి కంటే 6 శాతం వరకు అధిక ప్రతిఫలం ఈ పథకంలోనే ఉండడం గమనించొచ్చు. మంచి రాబడుల అవకాశాలు ఎక్కడ ఉంటే అక్కడ ఇన్వెస్ట్ చేసే స్వేచ్ఛ ఈ ఫండ్‌కు ఉంది. స్థానిక కంపెనీలతో పాటు విదేశీ కంపెనీల్లోనూ ఇన్వెస్ట్ చేయడం ఈ పథకం పెట్టుబడుల విధానంలో భాగం. ముఖ్యంగా అమెరికాకు చెందిన దిగ్గజ టెక్నాలజీ కంపెనీల్లో ఈ పథకం చెప్పుకోతగ్గ స్థాయిలో ఇన్వెస్ట్ చేసింది. అమెజాన్, మైక్రోసాఫ్ట్, గూగుల్ మాతృ సంస్థ ఆల్ఫాబెట్, ఫేస్‌బుక్‌లో ఈ పథకానికి గణనీయమైన పెట్టుబడులు ఉన్నాయి. వ్యాల్యూ స్టాక్స్‌కు ఈ పథకం ప్రాధాన్యం ఇస్తుంటుంది. అంటే కంపెనీ వ్యాపారం, మూలాల పరంగా మంచి విలువ కలిగి, ఆకర్షణీయమైన ధరల్లో ఉన్నప్పుడు ఇన్వెస్ట్ చేయడం ద్వారా అధిక రాబడులు తెచ్చిపెట్టే వ్యూహాన్ని పాటిస్తోంది. వాస్తవ విలువలకు మించి గరిష్ట స్థాయిల్లో ట్రేడవుతున్న స్టాక్స్‌కు దూరంగా ఉంటుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ రిస్క్‌ను సాధ్యమైనంత తగ్గించే విధంగా పనిచేస్తుంది. స్టాక్స్‌ను తరచూ మార్చదు. ఒక కౌంటర్‌లో దీర్ఘకాలం పాటు కొనసాగడాన్ని పాటిస్తుంది. స్థూల ఆర్థిక అంశాలు కాకుండా.. ఎంతో విలువ దాగున్న స్టాక్స్‌ను గుర్తించి పెట్టుబడులు పెడుతుంటుంది. పరిస్థితులకు అనుగుణంగా డెట్ సెక్యూరిటీలు, రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్‌లలో (రీట్)నూ ఇన్వెస్ట్ చేస్తుంటుంది. మధ్యకాల లక్ష్యాలకు (57 ఏళ్లు) దీర్ఘకాల లక్ష్యాలకు (10 ఏళ్లకు అంతకుమించి) ఈ పథకాన్ని ఎంపిక చేసుకోవచ్చు. ప్రస్తుతం ఈ పథకం నిర్వహణలో రూ.1,33,970 కోట్ల పెట్టుబడులు ఉన్నాయి. ఇందులో 77.32 శాతం ఈక్విటీల్లో, డెట్ సాధనాల్లో 13.71 శాతం, ఈక్విటీ హెడ్జింగ్ ఇన్‌స్ట్రుమెంట్లలో 2.53 శాతం, రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ (రీట్)లలో 1.33 శాతం చొప్పున పెట్టుబడులు పెట్టింది. 5.11 శాతం నగదు నిల్వలు ఉన్నాయి. రంగాల వారీ పెట్టుబడులను పరిశీలిస్తే.. అత్యధికంగా బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ రంగ కంపెనీలకు 33.80 శాతం, టెక్నాలజీ రంగ కంపెనీలకు 25.29 శాతం, కన్స్యూమర్ డిస్క్రిషినరీ కంపెనీలకు 7.48 శాతం చొప్పున కేటాయించింది. ప్రతినెలా రూ.1000 నుంచి సిప్ రూపంలో ఇన్వెస్ట్ చేసుకోవచ్చు.

# తడిసి మోపెడు అవుతున్న యుద్ధం ఖర్చు

## అమెరికా నెత్తిన భారీగా భారం పడడం ఖాయం

## ఇప్పటికే 7వేల కోట్లు ఖర్చయినట్లు అంచనాలు



**వాషింగ్టన్,(క్రైమ్ మిర్రర్):** 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' మొదలైన తర్వాత తొలి 24 గంటల్లో అగ్రరాజ్యం దాదాపు 779 మిలియన్ డాలర్లను అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.7వేల కోట్లు ఖర్చు చేసినట్లు అంచనాలు వెలువడుతున్నాయి. ఇదికాకుండా.. దాడులకు ముందే పలు యుద్ధ విమానాలు, నౌకలు, సైనిక బలగాలను అమెరికా పశ్చిమాసియాలో మోహరించింది. ఇందుకోసం అదనంగా మరో 630 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.5,700 కోట్లకు పైమాటే వెచ్చించి ఉండొచ్చని రక్షణరంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' పేరుతో ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడులు చేపట్టాయి. ఇప్పటివరకు వందల సంఖ్యలో లక్ష్యాలపై దాడులు చేశామని, టెహ్రాన్‌కు చెందిన 11 నౌకలను ధ్వంసం చేశామని యూఎస్ మిలిటరీ వెల్లడించింది. గగనతల, భూతల, సముద్ర దాడుల కోసం దాదాపు 20కి పైగా ఆయుధ వ్యవస్థలను అమెరికా వినియోగిస్తోంది. అయితే, ప్రస్తుతం దాడులు కొనసాగుతున్నందున.. ఈ ఘర్షణలకు అమెరికా వెచ్చించే ఖర్చెంతో ఇప్పుడే అంచనాకు రావడం కష్టమే.

ప్రస్తుతం అమెరికా-ఇజ్రాయెల్ దళాల వద్ద ఈ వ్యవస్థలు పరిమిత సంఖ్యలోనే ఉన్నాయి. అగ్రరాజ్యం కొన్నింటిని ఉక్రెయిన్‌కు పంపించింది. మరికొన్ని ఆసియా, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో మోహరించాయి. అందువల్ల ఆయుధ వ్యవస్థలను నష్టపోవడం ఆందోళనకరమే' అని అమెరికా మేధో సంస్థ స్టిమ్సన్ సెంటర్‌లో పనిచేసే సీనియర్ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేశారు. కాగా.. 2023 అక్టోబరు 7న జరిగిన

హమాస్ దాడి తర్వాత నుంచి ఇజ్రాయెల్‌కు అమెరికా 21.7 బిలియన్ డాలర్ల విలువైన సైనిక సాయాన్ని అందించినట్లు బ్రౌన్ యూనివర్సిటీ అధ్యయనం వెల్లడించింది. ఇది కాకుండా.. యెమెన్, ఇరాన్, పశ్చిమాసియాలో ఇజ్రాయెల్‌కు మద్దతుగా అమెరికా సాగిస్తోన్న ఆపరేషన్ల కోసం మరో 9.65 బిలియన్ డాలర్ల నుంచి 12.07 బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తోంది. ఇవన్నీ కలిపి చూస్తే.. రెండేళ్లకు పైగా పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల అమెరికాకు ఇప్పటివరకు అయిన ఖర్చు 31.35 బిలియన్ డాలర్ల నుంచి 33.77 బిలియన్ డాలర్ల అంటే దాదాపు రూ.3.1 లక్షల కోట్లకు పైమాటే. ఇప్పుడు ఇరాన్ ఘర్షణలు మరింతకాలం కొనసాగితే.. ఈ ఆర్థిక భారం మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. సెంటర్ ఫర్ న్యూ అమెరికన్ సెక్యూరిటీ గణాంకాల ప్రకారం.. యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్ ఫోర్డ్ వంటి యుద్ధ విమాన వాహకనౌకను నిర్వహించాలంటే రోజుకు 6.5 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.59 కోట్లు చొప్పున ఖర్చవుతుందట. అమెరికా-ఇరాన్ మధ్య సుదీర్ఘకాలంగా ఉన్న శత్రుత్వం గతవారం నుంచి మరింత ముదిరింది. ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై అగ్రరాజ్యం విరుచుకుపడటంతో పశ్చిమాసియా లో యుద్ధ జ్వాలలు చెలరేగాయి. ఈ ఉద్రిక్తతలు నానాటికీ మరింత తీవ్రంగా మారుతుండటం ఆందోళన

కలిగిస్తోంది. ఇరాన్‌పై యుద్ధం నాలుగైదు వారాలు కొనసాగొచ్చు అని స్వయంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అంటే సుదీర్ఘ కాల ఘర్షణలకు వాషింగ్టన్ సిద్ధమవుతోందా? అలాగైతే ఈ యుద్ధం వల్ల అమెరికాపై పడే భారమెంత అన్న భయాలు కలుగుతున్నాయి. ఇవిగాక, యుద్ధంలో ధ్వంసమైన ఆయుధ పరికరాల నష్టం అదనపు భారమే. ఈ ఘర్షణల సమయంలో కువైట్‌లో అమెరికాకు చెందిన మూడు యుద్ధ విమానాలు కూలిపోయాయి. ఫ్రెండ్లీ ఫైర్ లో భాగంగానే అవి కూలినట్లు అగ్రరాజ్యం చెబుతున్నా.. ఆర్థిక స్థిరత్వం, సాంకేతికతపరంగా ఇది ఆందోళనకర అంశమే. ఖర్చు పరంగా చూస్తే అమెరికాకు పెద్ద విషయం కాకపోవచ్చు. ఎందుకంటే అగ్రరాజ్య రక్షణ బ్జడెట్ ప్రస్తుతం ట్రిలియన్ డాలర్ల పైనే ఉంది. ఇప్పుడు దానిని 1.5 ట్రిలియన్ డాలర్ల వరకూ పెంచే అవకాశం ఉంది. కానీ, సమస్య ఏంటంటే ఘర్షణల్లో అమెరికా ఆయుధాలను కోల్పోవడమే. ఉద్రిక్తతలు నిరవధికంగా కొనసాగితే క్షిపణులను అడ్డుకునే వ్యవస్థలు పనిచేయడం కష్టం.



# అటవీశాఖ హనుమాన్ ప్రాజెక్ట్

### జల్‌జీవన్ తదితర పనులపై చర్చ

### సిఎం చంద్రబాబుతో పవన్ భేటీ

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంగళవారం భేటీ అయ్యారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్, అటవీ శాఖలకు సంబంధించిన వివిధ అంశాలపై ఇరువురు చర్చించారు. జల్ జీవన్ మిషన్ పనుల పురోగతి, నిధుల వినియోగం, పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని రోడ్ల అభివృద్ధికి కేటాయించిన నిధులు, నియోజకవర్గాల వారీగా జరిగిన కేటాయింపులు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ పంచాయతీల్లో చేపట్టిన 'మ్యాజిక్ డ్రెయిన్స్' పనుల గురించి సీఎంకు డిప్యూటీ సీఎం వివరించారు. అన్ని పంచాయతీల్లో ఈ తరహా డ్రెయిన్లు నిర్మించడం ద్వారా పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా అమలు చేయాలని ఇరువురు చర్చించారు. నీటిపారుదల శాఖ పరిధిలోని డ్రైనేజీల్లో పూడిక తీత అంశాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రస్తావించారు. వేసవిలోనే పూడిక తీత పనులు చేపట్టి.. రైతులు పంటలు వేసేలోపు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని వెల్లడించారు. అటవీ శాఖ చేపట్టిన 'హనుమాన్ ప్రాజెక్ట్' వివరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వివరించారు.

# స్త్రీశక్తి పథకంతో తగ్గిన రోడ్డు ప్రమాదాలు

### సిఎం చంద్రబాబుతో ప్రకాశం ఎస్పీ

### రాష్ట్రవ్యాప్తంగా అధ్యయనం చేయాలని అధికారులరు సిఎం సూచన


**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** రోడ్డు ప్రమాదాలపై రాష్ట్రవ్యాప్తంగా అధ్యయనం చేయాలంటూ ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. స్త్రీశక్తి పథకంతో రోడ్డు ప్రమాదాలు తగ్గాయని ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు సిఎం చంద్రబాబుతో అన్నారు. దీంతో ఈ రకంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రమాదాలపై అధ్యయనం చేయాల్సి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలను దశల వారీగా ప్రవేశపెట్టి.. అమలు చేస్తోంది. అందులో ఒక్కటి స్త్రీ శక్తి పథకం. ఈ పథకంలో భాగంగా మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం కల్పించారు. ఈ పథకంతో రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుతున్నాయి. ఈ మేరకు ప్రకాశం జిల్లా పోలీసుల అధ్యయనంలో వెలుగులోకి వచ్చింది. మంగళవారం రాజధాని అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా ఉన్నతాధికారులతో సమీక్షను వర్చువల్‌గా నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాద మృతుల సంఖ్య జిల్లాలో గణనీయంగా తగ్గిందంటూ సీఎం చంద్రబాబు దృష్టికి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు తీసుకెళ్లారు. స్త్రీ శక్తి పథకం అమలుకు ఆరు నెలల ముందు, తర్వాత పోల్చుకుంటే..19 శాతం మేర మరణాలు తగ్గినట్టు ఈ జిల్లా పోలీసులు ఇచ్చిన నివేదికలో స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇదే తరహా అధ్యయనం చేయించాలంటూ ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశించారు. గతంతో పోల్చుకుంటే ప్రకాశం జిల్లాలో10 శాతం మేర మరణాలు తగ్గినట్టు నివేదికలో వెల్లడించారు.

# పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

### వడదెబ్బకు ముందే అప్రమత్తత అవసరం

### గ్రామాల్లో మంచినీరు, పశుగ్రాసం ప్రణాళికలు ముఖ్యం

**విజయవాడ,(క్రైమ్ మిర్రర్):** వేసవి రాకముందే రాష్ట్రంలో ఎండలు మండుతున్న తీరు చర్చనీయాంశం గా మారింది. గత రెండు, మూడు రోజులుగా రాష్ట్రంలో 35 డిగ్రీల సెల్సియస్ దాటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మంగళవారం నాడు పలు రాయలసీమ జిల్లాలతో పాటు, కోస్తా జిల్లాల్లో కూడా 35 నుండి 36 డిగ్రీల గరిష్ట ఉషోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో వర్షం కురిసినప్పటికీ అత్యధిక జిల్లాల్లో సూర్య ప్రతాపమే కొనసాగింది. వాతావరణ శాఖ జారీ చేసిన అధికారిక ప్రకటన ప్రకారం ఈ ఏడాది మార్చి నెలలో వేసవి కాలం ప్రారంభమై మే నెలాఖరు వరకు కొనసాగాల్సి ఉండగా ఫిబ్రవరి నెలలోనే ఈ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు కావడం ఆందోళనకరం. కొన్ని సంవత్సరాలు గా దేశవ్యాప్తంగా వాతావరణంలో ఈ తరహా మార్పులు కనిపిస్తున్నాయి. భారత వాతావరణ శాఖ గణాంకాల ప్రకారం 2024 సంవత్సరం భారతదేశ చరిత్రలో అత్యంత వేడి నమోదైన సంవత్సరాల్లో ఒకటిగా నిలిచింది. ఆ సంవత్సరం మన రాష్ట్ర సగటు ఉష్ణోగ్రత సుమారు 1 నుండి 1.5 డిగ్రీల వరకు అధికంగా నమోదైనట్లు వాతావరణ విభాగ విశ్లేషణలు చెబుతున్నాయి. గత ఏడాది అనంతపురం, కర్నూలు, నంద్యాల, గుంటూరు జిల్లాలో 45 నుండి 47 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అయితే, మార్చి నెల మధ్యలోనో, ఏప్రిల్ ప్రారంభం నుండో మండే ఎండలు ఈ సారి ఫిబ్రవరిలోనే ప్రారంభం కావడం ముందస్తు హెచ్చరికగా భావించక తప్పదు. ఒక అధ్యయనం



ప్రకారం 2010 తరువాత ప్రతి ఐదు సంవత్సరాల కాలంలో దేశ వ్యాప్తంగా ఉష్ణోగ్రతల తీవ్రత పెరుగుతోంది. వడ గాలుల తీవ్రత, అవి కొనసాగే కాలవ్యవధి పెరుగుతోంది. ఆ క్రమంలోనే 2024 వేసవిలో దేశవ్యాప్తంగా వడదెబ్బ కేసులు గణనీయంగా పెరిగాయి. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాత్కాలిక గణాంకాల ప్రకారం, దేశ వ్యాప్తంగా వడదెబ్బ కారణంగా వందల సంఖ్యలో మరణాలు నమోదయ్యాయి. మన రాష్ట్రంలో కూడా గత వేసవిలో వడదెబ్బ కారణంగా రెండు డజన్లకు పైగా మరణాలు నమోదైనట్లు సమాచారం. ఇటువంటి ఉత్పాతాలు కేవలం వైద్య, ఆరోగ్య పరమైన అంశాలనే కాదు. సామాజిక అసమానతల్ని కూడా బట్టబయలు చేస్తాయి. నిర్మాణరంగ కార్మికులు, వ్యవసాయ కార్మికులు, ఉపాధి శ్రామికులు, రోడ్లపై చిన్నా చితక పనులు చేస్తూ పొట్ట పోసుకునే కష్టజీవులే వడదెబ్బ, వేడి గాలుల బాధితుల్లో అధిక సంఖ్యలో ఉండటం ఈ వాస్తవాన్నే విదితం చేస్తోంది.

# పశ్చిమాసియా ఘర్షణలు

### ముగ్గురు భారత నావికుల మృతి

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** పశ్చిమాసియా ఘర్షణల్లో ఇప్పటివరకు భారతదేశానికి చెందిన ముగ్గురు నావికులు మృతి చెందినట్లు షిప్పింగ్ డైరెక్టర్ జనరల్ వెల్లడించింది. ఒమన్ తీర ప్రాంతాల్లో ఉన్న పలు వాణిజ్య నౌకలపై ఇరాన్ చేసిన దాడుల్లో ముగ్గురు భారతీయులు మృతిచెందగా మరొకరు తీవ్రంగా గాయపడినట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో షిప్ ఆపరేటర్లకు అడ్వైజరీ జారీ చేసింది. గల్ఫ్ ఆఫ్ ఒమన్, హోర్ముజ్ జలసంధి, పర్షియన్ గల్ఫ్‌లో పరిస్థితులను గమనిస్తున్నామని పేర్కొంది. ఆయా ప్రాంతాల్లో క్షిపణి, డ్రోన్ కార్యకలాపాలకు సమస్యలు ఉన్నట్లు గుర్తించామని తెలిపింది. షిప్ ఆపరేటర్ల భద్రతను కచ్చితంగా దృష్టిలోఉంచుకోవాలని.. అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే రిపోర్టు చేయాలని సూచించింది. తాజా నివేదికల ప్రకారం.. భారత జెండా ఉన్న నౌకలను బంధించినట్లు ఎటువంటి సమాచారం రాలేదని షిప్పింగ్ డైరెక్టర్ జనరల్ శ్యామ్ జగన్నాథన్ పేర్కొన్నారు. ఇప్పటివరకు రక్షించిన సిబ్బందిని స్వదేశానికి రప్పించడానికి ఒమన్‌లోని భారత రాయబార కార్యాలయం చర్యలు తీసుకుంటుందన్నారు. పశ్చిమాసియా లో ఉద్రిక్తతలు పెరుగుతున్నందున పర్షియన్ గల్ఫ్ సమీపంలో చిక్కుకొన్న భారతీయ నావికులకు తక్షణ సాయం అందించడానికి.. వారిని భారత్‌కు తరలించడానికి ప్రత్యేక ప్రతిస్పందన బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# అవయవదానంలో రాష్ట్రానికి ఆరోస్థానం

### కేంద్ర గణాంకాలు వెల్లడి: మంత్రి సత్యకుమార్



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** అవయవదానంలో రాష్ట్రానికి ఆరో స్థానం లభించిందని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా అవయవదానాల్లో ఏపీ ఆరో స్థానంలో నిలిచిందన్నారు. మంగళవారం జీవన్‌దాన్ కార్యకలాపాలపై మంత్రి సత్యకుమార్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత రెండు నెలల్లో రాష్ట్రంలో 64 మందికి కొత్త జీవితం లభించిందని అన్నారు. గతంతో పోలిస్తే ఈ ఏడాది అవయవదానంపై స్పందన గణనీయంగా పెరిగిందన్నారు. యువత, మధ్య వయస్సు వారిలో అవయవదానం పట్ల అవగాహన పెరుగుతున్నట్లు స్పష్టమవుతోందన్నారు. అవయవాల కోసం వేచి ఉన్న 5000 మందిలో 50 ఏళ్ల లోపు వారే అత్యధికంగా ఉన్నారని మంత్రి వెల్లడించారు. గత ఏడాది 301 అవయవమార్పుడులు జరిగాయన్నారు.

# జంట హత్య కలకలం


### భార్య, అత్తను హతమర్చిన దుండగుడు

**కాకినాడ,(క్రైమ్ మిర్రర్):** తూర్పుగోదావరి జిల్లాలో దారుణం జరిగింది. ఓ వ్యక్తి తన భార్య, అత్తను కత్తితో నరికి చంపాడు. సీతానగరం మండలం బొబ్బిలంకలో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతులను లత, లక్ష్మిగా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోడదాసి సీతారామరాజు, లత ప్రేమ వివాహం చేసుకున్నారు. గత కొంతకాలంగా వారి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో లత తన తల్లి లక్ష్మి ఇంట్లో ఉంటోంది. సోమవారం అర్ధరాత్రి అత్తగారింటికి వెళ్లిన సీతారామరాజు.. లత, లక్ష్మిలను కిరాతకంగా నరికి చంపాడు. కుటుంబ విభేదాల నేపథ్యంలో ఓ వ్యక్తి తన మొదటి భార్యతో పాటు అత్తను కత్తితో నరికి హత్య చేసిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. జననివాస ప్రాంతాల్లో ఈ ఘటన జరగడంతో భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. స్థానికుల వివరాల మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. చోడదాసి సీతారామరాజు తన మొదటి భార్య లత (30), అత్త గుమ్మడి లక్ష్మి (50)పై కత్తితో దాడి చేసి హత్య చేశాడు. అనంతరం నేరానికి ఉపయోగించిన కత్తిని గోదావరిలో పడేసి సీతానగరం పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. 15 ఏళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్న సీతారామరాజు, లతలకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. కుటుంబ కలహాల కారణంగా కొంతకాలంగా విడిగా ఉంటున్నప్పటికీ.. ఒకే వీధిలో నివసిస్తున్నారు. నిందితుడు సీతారామరాజు ప్రస్తుతం మరో మహిళను వివాహం చేసుకున్నాడు. భార్యపై అనుమానమే ఈ ఘటనకు కారణమని పోలీసులు తెలిపారు. నిందితుడు గతంలోనూ ఓ హత్య కేసులో జైలుకెళ్లి వచ్చినట్లు చెప్పారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు



# ధోతీ-స్టైల్‌లో స్టార్ హీరోయిన్.. డ్రెస్ ధర ఎన్ని లక్షలో తెలుసా?

గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా ఫ్యాషన్ మారథాన్‌లో సందడిగా కనిపించింది. ఆపై తన కొత్త సినిమా ది బ్లఫ్ ప్రెస్ టూర్‌లో పాల్గొని అందరి చూపు తనవైపు తిప్పుకుంది. హాలీవుడ్ దర్శకులు రూసో బ్రదర్స్ ది బ్లఫ్ చిత్రాన్ని తెరకెక్కించారు. ఫిబ్రవరి 25న అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది. ఇంగ్లీష్‌తోపాటు తెలుగులో కూడా ఈ చిత్రం విడుదల కానుంది. ఈ మూవీలో ప్రియాంక చోప్రా ఒక సముద్రపు దొంగ పాత్రలో నటించింది. క్రూరమైన హింసాత్మక గతాన్ని వదిలేసి తన కుటుంబాన్ని కాపాడుకోవాలనుకునే ఒక మహిళ చేసే పోరాటమే ఈ సినిమా అసలు కథ. ది బ్లఫ్ మూవీ ప్రెస్ టూర్‌లో సరికొత్త డ్రెస్‌లో ప్రియాంక చోప్రా పాల్గొంది. ఖరీదైన ధోతీ-స్టైల్ దుస్తులు ధరించి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ దుస్తులను జిమ్మెర్మాన్ బ్రాండ్ నుండి తయారు చేశారు. లూనా డ్రేప్డ్ హరేమ్ ప్యాంట్స్ ధర రూ. 1.43 లక్షలు, కోఆర్డినేటింగ్ సిల్క్ శాటిన్ షిఫాన్ టాప్ ధర రూ.77వేలు. మొత్తం ధర సుమారు రూ. 2.20 లక్షలు అని తెలుస్తోంది. లో-బ్యాక్ డిజైన్‌తో చేసిన ఈ ధోతీ డ్రెస్ చాలామందిని ఆకట్టుకుంది.రాజమౌళి, మహేశ్ బాబు కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం 'వారణాసి' (ఝుతీఝుఝుంఅ). ఇందులో ప్రియాంక చోప్రా మందాకిని అనే ప్రధాన పాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. వారణాసి మూవీతో హాలీవుడ్ నుంచి ఆమె తిరిగి ఇండియన్ సినిమాకు వస్తుంది. బాలీవుడ్, హాలీవుడ్ ఇండస్ట్రీలలో ప్రియాంక తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంది.







# 'గుప్పెడంత మనసు' జగతి మేడమ్ షాకింగ్ సినిమా

స్వతహాగా కన్నడ అమ్మాయి అయిన జ్యోతిరాయ్.. 'గుప్పెడంత మనసు' సీరియల్‌లో జగతి మేడమ్‌గా తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైంది. కొన్నేళ్ల క్రితం ఉన్నట్లుండి పూర్తిగా సీరియల్స్ చేయడం తగ్గించేసిన ఈమె, సినిమాలు చేస్తూ వచ్చింది. ఈ క్రమంలోనే 'కిల్లర్' పేరుతో తెరకెక్కుతున్న చిత్రం నుంచి అప్‌డేట్ వచ్చేసింది. తాజాగా టీజర్ రిలీజ్ చేశారు.సీరియల్‌లో పద్ధతి అయిన పాత్రల్లో కనిపించిన జ్యోతిరాయ్.. ఈ సినిమాలో సూపర్ ఉమన్ తరహా పాత్ర చేసినట్లు టీజర్ చూస్తుంటే అర్థమవుతోంది. టెరర్రిస్ట్(ఉగ్రవాది), వ్యాంపైర్(రక్త పిశాచి), స్పై(గూఢచారి) అనే కన్ఫ్యూజన్.. జ్యోతి పోషించిన పాత్రలో చూపించారు. ఓవైపు ఫుల్ రొమాన్స్ చూపిస్తూనే మరోవైపు ఈమె పాత్రతో యాక్షన్ కూడా చేయించారు. ఈమె భర్త పూర్వజ్.. ఇదే మూవీలో పోలీస్‌గా నటించాడు. టీజర్ అయితే ఆసక్తికరంగానే ఉంది. మరి మూవీ ఎలా ఉంటుందనేది చూడాలి?

# అమెరికా వీసా కష్టాలతో గాయపడ్డ సింహం

## ట్రైజర్ విడుదలలో నటదర్శకుడు తరుణ్ భాస్కర్

నూతన తరహా సినిమాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు తరుణ్ భాస్కర్ మరోసారి వార్తల్లో నిలిచారు. 'పెళ్లి చూపులు'తో టాలీవుడ్‌కు న్యూ ఏజ్ కథనం ఎలా ఉండాలో చూపించిన ఆయన, 'ఈ నగరానికి ఏమైంది' సినిమాతో కల్ట్ ఫాలోయింగ్ సంపాదించారు. దర్శకుడిగానే కాకుండా నటుడిగానూ వరుస చిత్రాలతో బిజీ అవుతున్న తరుణ్ భాస్కర్ ఇప్పుడు 'గాయపడ్డ సింహం' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రానికి కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వం వహించగా, ఫరియా అబ్దుల్లా, మానసా చౌదరి కథానాయికలుగా నటించారు. దర్శకుడు పవన్ సాధినేని సమర్పకుడిగా వ్యవహరించడం విశేషం. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాకు సంబంధించిన టీజర్, ట్రైలర్ కలిపిన 'ట్రైజర్' ను తాజాగా విడుదల చేశారు. విడుదలైన ట్రైజర్‌కు సోషల్ మీడియాలో మంచి స్పందన లభిస్తోంది. కామెడీ, వ్యంగ్యం, యాక్షన్ అంశాలను కలగలిపి సరదాగా రూపొందించినట్లు కనిపిస్తోంది. కథాంశం విషయానికి వస్తే? అమెరికా వెళ్లాలని కలలు కనే ఓ యువకుడి జీవితంలో చోటుచేసుకునే సంఘటనల చుట్టూ సినిమా తిరుగుతుంది.

# మృణాళ్ చుట్టూ పెళ్లి రూమర్లు

బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్ ఈ మధ్య కాలంలో డేటింగ్, పెళ్లి రూమర్లతో హాట్ టాపిక్‌గా నిలుస్తున్నారు. ఈ రూమర్స్ మధ్య బాలీవుడ్ హీరో చేసిన పని హాట్ టాపిక్‌గా మారింది. యంగ్ హీరో సిద్ధాంత్ చతుర్వేది మృణాల్‌పై పూల వర్షం కురిపించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. మృణాల్ ఠాకూర్, సిద్ధాంత్ చతుర్వేది కలిసి నటించిన తాజా చిత్రం 'దో దీవానే షెహర్ మే' ప్రమోషన్లలో భాగంగా ఈ జంట ఒక ఈవెంట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవెంట్ వేదిక బయట ఫొటోగ్రాఫర్లతో మాట్లాడుతున్న మృణాల్‌పై సిద్ధాంత్ గొడుగులో నింపుకుని తెచ్చిన పూలతో అకస్మాత్తుగా పూల వర్షం కురిపించాడు. దీనికి మృణాల్ ఇచ్చిన స్మైల్ రియాక్షన్ నెటిజన్లను ఆకట్టుకుంది. అక్కడితో ఆగని సిద్ధాంత్, అదే ప్రమోషనల్ ఈవెంట్ స్టేజ్‌పైనా మరోసారి మృణాల్‌పై పూలు చల్లాడు. ఈ రెండు ఘటనలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండటంతో వీరిద్దరి మధ్య ఏదైనా ప్రత్యేక బంధం ఉందా అనే చర్చలు మొదలయ్యాయి. అభిమానులు, నెటిజన్లు తమదైన శైలిలో కామెంట్లు చేస్తూ ఊహాగానాలు పెంచుతున్నారు. మరోవైపు మృణాల్ ఠాకూర్ తమిళ స్టార్ హీరో ధనుష్‌తో డేటింగ్‌లో ఉందనే వార్తలు కూడా కొంతకాలంగా వినిపిస్తున్నాయి. ఫిబ్రవరి 14న వీరిద్దరి పెళ్లి జరుగుతుందనే రూమర్లు వచ్చినప్పటికీ మృణాల్ టీమ్ వాటిని ఖండించింది. అవి కేవలం పుకార్లేనని స్పష్టం చేసింది. అయినప్పటికీ ఈ డేటింగ్ వార్తలు మాత్రం పూర్తిగా చల్లారలేదు. సిద్ధాంత్‌తో మృణాల్ తరచుగా కలిసి కనిపించడం కూడా కొత్త చర్చలకు దారితీస్తోంది. అయితే వీరిద్దరూ కలిసి సినిమా చేస్తున్న కారణంగా ప్రమోషన్లలో భాగంగానే కలుస్తున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. 'దో దీవానే షెహర్ మే' చిత్రం ఫిబ్రవరి 20న ప్రేక్షకుల ముందుకు రానుండగా, అడివి శేష్‌తో కలిసి నటించిన తెలుగు సినిమా 'డెకాయిట్' ఏప్రిల్ 10న విడుదలకు సిద్ధమవుతోంది.





# ఎ పుష్ప 2 తర్వాత బన్నీ నెక్ట్స్ స్టెప్.. జోడీగా ప్రభాస్ హీరోయిన్..!

'పుష్ప 2'తో దేశవ్యాప్తంగా అల్లు అర్జున్ స్టార్‌డమ్ ఏ స్థాయికి చేరిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మాస్ ఇమేజ్‌ను పాన్-ఇండియా రేంజ్‌లో మరింత స్ట్రాంగ్‌గా ఎస్టాబ్లిష్ చేసిన ఈ సినిమా తర్వాత బన్నీ చేసే ప్రతి ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం అల్లు అర్జున్, స్టార్ దర్శకుడు అట్లీ దర్శకత్వంలో రూపొందుతున్న భారీ పాన్-ఇండియా సినిమాలో నటిస్తున్నాడు. హై ఎనర్జీ యాక్షన్, గట్టి ఎమోషన్, కమర్షియల్ టచ్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా బన్నీ కెరీర్‌లో మరో కీలక మైలురాయిగా నిలుస్తుందని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అట్లీ ప్రాజెక్ట్ పూర్తయ్యాక అల్లు అర్జున్ పూర్తిగా డిఫరెంట్ కంటెంట్‌తో ప్రేక్షకుల ముందుకు రావాలని ప్లాన్ చేస్తున్నాడట. అదే క్రమంలో ఇప్పటికే అధికారికంగా ప్రకటించిన అల్లు అర్జున్ -- లోకేష్ కనగరాజ్ కాంబినేషన్ ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. 'ఖైదీ', 'విక్రమ్', 'లియో', 'కూలీ' వంటి సినిమాలతో ఇంటెన్స్ నరేషన్, స్టైలిష్ యాక్షన్‌కు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న లోకేష్ కనగరాజ్‌తో బన్నీ సినిమా అంటే సహజంగానే అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ సినిమా పాన్-ఇండియా స్థాయిలో రూపొందనుండగా, యాక్షన్‌తో పాటు ఎమోషనల్ డెప్త్ కూడా బలంగా ఉండనుందని సమాచారం. లోకేష్ మార్క్ రియలిస్టిక్ టోన్‌కు అల్లు అర్జున్ ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్ జతకలిస్తే ఓ ఫ్రెష్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ వస్తుందని అభిమానులు భావిస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవి శంకర్‌లు ఈ ప్రాజెక్ట్‌ను అత్యంత గ్రాండ్‌గా నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇక ఈ సినిమాలో హీరోయిన్ ఎంపికపై తాజాగా ఆసక్తికరమైన ప్రచారం జరుగుతోంది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్‌ని ఫిమేల్ లీడ్‌గా తీసుకునే ఆలోచనలో మేకర్స్ ఉన్నారని ఇండస్ట్రీ వర్గాల సమాచారం. ప్రభాస్‌తో 'సాహో'లో నటించడం ద్వారా తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్న శ్రద్ధా, ఇటీవల 'స్త్రీ 2' సినిమాతో తన నటనకు విమర్శకుల ప్రశంసలు, అవార్డులు కూడా అందుకుంది. ఆ సినిమా తర్వాత ఆమె చేసే ప్రతి ప్రాజెక్ట్‌పై నార్త్‌తో పాటు సౌత్‌లోనూ ఆసక్తి పెరిగింది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.